# వేకువ సమయం

సంపుటి: 14 సంచిక: 151

VEKUVA SAMAYAM TELUGU DAILY

⋆ Mahabubnagar ⋆ Hyderabad ⋆ Miryalaguda & Rangareddy సంపాదకులు : కె.భాస్కర్‌రావు రూ.2.00/- పేజీలు 8 తేది: బుధవారం 24 జూన్ 2026








**సమయం ప్రతినిధి:** టీవీకే ఒక నటుడి పార్టీ అంటూ ప్రత్యర్థులు చేస్తున్న విమర్శలను తమిళనాడు సీఎం విజయ్ తిప్పికొట్టారు. గవర్నర్ ప్రసంగంపై చర్చ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ పెట్టాక ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నానని అన్నారు. ప్రజల తరఫున పోరాడానని చెప్పారు. పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేశారు. కరూర్ తొక్కిసలాట కాంట్రవర్సీ రూపంలో పెను సవాలు ఎదురైందని అన్నారు. ఫ్యాన్ క్లబ్‌లుగా ఉన్న సమయంలో కూడా తాము ప్రజల పక్షాన నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో కొన్ని సంవత్సరాల పాటు సేవా కార్యక్రమాల ద్వారా టీవీకే పార్టీ పునాది ఏర్పడిందని అన్నారు. సినిమాల్లో కూడా తాను సామాజిక న్యాయం, అవినీతి వ్యతిరేకతను చూపించానని చెప్పారు. 2008లో శ్రీలంక తమిళుల కోసం, 2011లో మత్స్యకారుల తరఫున నిరసన కార్యక్రమాలు నిర్వహించిన విషయాన్నీ పేర్కొన్నారు. జల్లికట్టు నిరసనలకు కూడా మద్దతు తెలిపిన విషయాన్ని పేర్కొన్నారు.సంఘ సంస్కర్తలు చూపించిన మార్గంలో తాము ముందుకు వెళుతున్నామని కూడా సీఎం విజయ్ తెలిపారు. మతవిశ్వాసాలు వలదన్న పెరియార్ వాదనకు తాము వ్యతిరేకమైనప్పటికీ స్థూలంగా ఆయన చూపించిన బాటలోనే నడుస్తున్నామని అన్నారు. అంబేద్కర్, కామరాజార్లను ఆదర్శంగా తీసుకున్నామని చెప్పారు. చాలా మంది మొదట పార్టీ పెట్టి ఆపై ప్రజల వద్దకు వెళతారని, తాను ముందు ప్రజల్లో ఉండి ఆ తరువాత పార్టీ పెట్టానని అన్నారు.




**సమయం ప్రతినిధి:** ఏఐ సంస్థ ఆంథ్రోపిక్‌కు చెందిన అత్యాధునిక ఏఐ మోడల్స్ ఇతర దేశాలకు అందకుండా అమెరికా ప్రభుత్వం నిషేధించడంపై ఐరోపాలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ఏఐ రంగంలో సార్వభౌమత్వం సాధించాలన్న డిమాండ్స్ పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో జర్మనీ అంతరిక్ష పరిశోధన శాఖ మంత్రి డొరొతీ బార్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అంతరిక్ష ప్రయోగాలకు ఐరోపా, జర్మనీ అందించే సాంకేతికతలు కీలకమని గుర్తు చేశారు. 'మేము లేకపోతే నాసా స్పేస్ మిషన్లు సాధ్యం కాదు. ఐరోపా సర్వీస్ మాడ్యుల్ లేకుండా నాసా చంద్రుడిని చేరలేదు' అని ఇటీవల వీవాటెక్ ట్రేడ్ షో సందర్భంగా మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అంతరిక్ష రంగంలో ఆధిపత్యం కోసం మరో కూటమి కూడా ఏర్పాటైందని మంత్రి డొరొతీ పేర్కొన్నారు. రష్యా, చైనా, ఉత్తర కొరియా, ఇరాన్ దేశాలు అంతరిక్ష రంగంలో ఐరోపాను అధిగమించకూడదని స్పష్టం చేశారు. అమెరికా టెక్నాలజీపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని ఐరోపా సమాఖ్య భావిస్తోంది. సెమీ కండక్టర్లు మొదలు, క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐ వరకూ వివిధ రంగాల్లో స్వదేశీ సంస్థల అభివృద్ధిపై దృష్టిసారించింది. ఇందుకోసం ఒక వ్యూహాన్ని కూడా రూపొందించుకుంది. ఆర్థికంగా, రాజకీయంగా తాము కోల్పోయిన ప్రాభవాన్ని మళ్లీ దక్కించుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఐరోపా, అమెరికా మధ్య విభేదాలు పెరిగితే అధ్యక్షుడు ట్రంప్ క్రిటికల్ సాంకేతికతలపై నిషేధం విధించవచ్చని ఐరోపాలో ఎప్పటినుంచో భయాలు వ్యక్తం అవుతున్నాయి.




**న్యూఢిల్లీ, సమయం ప్రతినిధి:** రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు అందజేశారు. ఈ విడతలో మొత్తం 2 పద్మ విభూషణ్, 7 పద్మభూషణ్, 56 పద్మశ్రీ పురస్కారాలు ప్రదానం చేశారు. సినీ, సాహిత్య, వైద్య, క్రీడా తదితర రంగాల్లో విశేష కృషి చేసిన పలువురు ప్రముఖులు ఈ గౌరవాలను అందుకున్నారు. మలయాళ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ పురస్కారం లభించింది. అలాగే ప్రముఖ వైద్య నిపుణులు నోరి దత్తాత్రేయుడుకు కూడా పద్మభూషణ్ అవార్డు ప్రదానం చేశారు. తెలుగు సినీ రంగానికి చెందిన ప్రముఖ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌తో పాటు నటుడు ఆర్. మాధవన్‌కు పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. క్రికెటర్ రోహిత్ శర్మకు కూడా పద్మశ్రీ అవార్డును రాష్ట్రపతి అందజేశారు. దేశ అభివృద్ధికి, తమ తమ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను గౌరవించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది పద్మ పురస్కారాలను ప్రదానం చేస్తోంది.




**హైదరాబాద్, (సమయం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత జీవిత బీమా పథకాన్ని ఎల్లుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ పథకం కింద అర్హులైన ఉద్యోగులు, పెన్షనర్లకు రూ. 1.20 కోట్ల వరకు ఉచిత జీవిత బీమా రక్షణ కల్పించనున్నారు. సహజ మరణం, ప్రమాద మరణం వంటి సందర్భాల్లో బీమా ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు బ్యాంకులతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఉద్యోగులు, పెన్షనర్ల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

**నగరంలో క్యూర్ (ఓఆర్ఆర్ లోపలి ప్రాంతం) పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి హౌసింగ్ బోర్డు చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ కొత్త పథకానికి పేరు సూచించాలంటూ బోర్డు కోరుతోంది. మంచి పేరు సూచించిన వారికి రూ.1 లక్ష బహుమతి అందజేస్తామని ప్రకటించింది. ఈ పథకానికి ప్రజల నుంచే పేరు తీసుకోవాలని బోర్డు నిర్ణయం తీసుకుంది.**




**హైదరాబాద్, (సమయం ప్రతినిధి):** ఈ మేరకు ఈ నెల 28 వరకూ సోషల్ మీడియా వేదికగా పోటీ నిర్వహించనున్నారు. tghd.official ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఎంట్రీలకు అవకాశం కల్పిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. ఆసక్తి ఉన్న వారు లక్ష ఇళ్ల పథకానికి మంచి పేరు సూచించి బహుమతిని సొంతం చేసుకోండి మరి.

**సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనతో లక్ష ఇళ్ల ప్రాజెక్ట్..**

క్యూర్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఫ్లాట్ల నిర్మాణం జరుగుతోంది. ఇళ్ల కేటాయింపును లాటరీ పద్ధతిలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి త్వరలో పూర్తి మార్గదర్శకాలను కూడా సూచించనున్నారు. ఇందులో ప్రజలను భాగస్వాములుగా చేసేందుకు హౌసింగ్ బోర్డు.. ఈ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

## హన్వాడలో విత్తన మేళా ప్రారంభించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**నాణ్యమైన విత్తనాలే వినియోగించాలి.. నకిలీ విత్తనాల విక్రేతలపై కఠిన చర్యలు**



**మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి):** రైతులు నాణ్యమైన, ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. నకిలీ, గడువు ముగిసిన విత్తనాలను కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హన్వాడ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన విత్తన మేళాను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, అక్రమాలకు పాల్పడే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే లక్ష్యంతో రైతు ముంగిట్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ఈ నెల 23 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలోని రైతు వేదికలలో విత్తన మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేళాల ద్వారా రైతులకు పంటలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయల సాగుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆధునిక వ్యవసాయ విధానాలకు అనుగుణంగా సూక్ష్మ యూరియా, సూక్ష్మ డి.ఏ.పీ. ఎరువులను ప్రదర్శించి రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రైతులు యూరియాను మోతాదుకు మించి వాడకుండా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంతో పాటు రైతుల ఖర్చులను తగ్గించే దిశగా ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఎంపిక చేసిన రైతు వేదికల వద్దనే ఎరువులు అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. దీనివల్ల రైతులు గ్రామ స్థాయిలోనే విత్తనాలు, ఎరువులు పొందగలరని, సమయం, రవాణా ఖర్చులు ఆదా అవుతాయని పేర్కొన్నారు. అనంతరం కూరగాయల సాగులో ఆధునిక పద్ధతులు, శాస్త్రీయ సూచనలు, వ్యాధుల నివారణ చర్యలపై ఉద్యాన శాఖ రూపొందించిన ప్రత్యేక పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. రైతులు కూరగాయల సాగుపై అవగాహన పెంచుకొని అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యాన అధికారి వేణుగోపాల్, జిల్లా సహకార అధికారి కృష్ణ, తహసీల్దార్ కిష్టా నాయక్, మండల అభివృద్ధి అధికారి యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఆరోగ్యవంతమైన సమాజానికే ఒలంపిక్ రన్ : పాల్గొన్న మంత్రి

**హైదరాబాద్, (సమయం ప్రతినిధి) :** తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 40వ ఒలింపిక్ డే రన్–2026 కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా,యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో పాటు తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఏపి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. నగరంలోని ఎల్‌బీ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో సాట్స్ చైర్మన్ శివసేన రెడ్డి ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ,నగరం నలుమూలల నుంచి ఒలింపిక్ జ్యోతిని తీసుకువచ్చిన ప్రతి క్రీడాకారుడికి అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరిలో ఒలింపిక్ స్ఫూర్తిని నింపే లక్ష్యంతో ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఒలింపిక్ డే రన్ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.ఒలింపిక్ డే రన్ కేవలం క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడమే కాకుండా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. క్రమశిక్షణతో కూడిన క్రీడాకారులే జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరని,మిలిటరీ సైనికులకు ఉన్నంత క్రమశిక్షణ క్రీడాకారులకు కూడా ఉండాలని సూచించారు.




**హైదరాబాద్, (సమయం ప్రతినిధి) :** నగరంలోని పాతబస్తీలో మంగళవారం భారీ చోరీ కలకలం రేపింది. ఓ ఏటీఎం క్యాష్ వ్యాన్ డ్రైవర్.. రూ. 17 లక్షల నగదును అపహరించి పరారయ్యాడు. పక్కా ప్రణాళికతోనే ఈ దొంగతనం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. నగదును దొంగిలించిన అనంతరం సదరు డ్రైవర్, ముందుగానే అక్కడ సిద్ధంగా ఏర్పాటు చేసుకున్న బైక్‌పై ఎక్కి క్షణాల్లో మాయమయ్యాడు. పగటిపూట రద్దీగా ఉండే పాతబస్తీ ప్రాంతంలో ఈ తరహా భారీ చోరీ జరగడం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ చోరీకి పాల్పడిన నిందితుడిని పట్టుకునేందుకు చార్మినార్ పోలీసులు రంగంలోకి దిగారు. ఘటనా స్థలంతో పాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను సేకరించి, వాటి ఆధారంగా నిందితుడి కదలికలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. డ్రైవర్ కదలికలు, బైక్ వెళ్లిన దారి, ఘటనకు ముందు, తర్వాత అతడి ఫోన్స్ కాల్స్ పై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ భారీ స్కామ్‌లో డ్రైవర్‌కు బయటి వ్యక్తులు ఎవరైనా సహకరించారా అనే కోణంలో కూడా పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.

# సంపాదకీయం

## కులం గోడలు ఆ ఒక్కచోటేనా?

విద్య ద్వారా కులం అడ్డుగోడలు కూల్చుతామని రాష్ట్ర ముఖ్యమంత్రులు మాట్లాడటాన్ని ఇప్పుడున్న పరిస్థితుల్లో మనం ఊహించలేం! సర్వాంతర్యామిలా కులం అన్నిరంగాల్లో పాతుకుపోయిన పరిస్థితుల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాన్నొక అడ్డుగోడగా భావించటమే కాదు, దాన్ని కూల్చటానికంటూ ఒక కార్యాచరణనూ మొదలుపెట్టారు. ఒక కోణం నుంచి చూస్తే కారుచీకట్లో కాంతిరేఖలాగా ఇది కనిపిస్తుంది. మరో కోణం నుంచి చూస్తే ఇదొక ముందడుగు లాగానే కన్పిస్తుంది తప్ప గమ్యాన్ని చేరుకోగలమా? లేదా? అన్న సందేహాన్నీ కలగచేస్తుంది. ఇప్పటివరకూ విద్యావ్యవస్థను ఎంతగా దారితప్పించామో నిశితంగా పరిశీలిస్తే ఈ సందేహంలో సముచితతత్వం కొంతవరకూ అర్థమవుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులకు విడివిడిగా రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటుచేయటం ద్వారా సమాజంలో ఉన్న కుల/వర్గ విభజనలను మరింతగా స్థిరీకరిస్తున్నామని రేవంత్ పదేపదే విమర్శిస్తున్నారు. విద్యార్థి దశలోనే పిల్లల్లో కులాల అడ్డుగోడలను కట్టటం ద్వారా వాళ్లలో సామాజిక సమానత్వ భావన, సౌభ్రాతృత్వం అభివృద్ధికావటం లేదని రేవంత్ వ్యక్తంచేస్తున్న ఆందోళనలో సహేతుకతను కాదనలేం. దీనికి విరుగుడుగా రేవంత్ ప్రభుత్వం 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ప్రాజెక్టును చేపట్టింది. నియోజకవర్గానికి ఒకటిచొప్పున 119 స్కూళ్లు ఏర్పాటుచేయాలన్నది ఆ ప్రాజెక్టు లక్ష్యం. ఇప్పటికే చాలాచోట్ల వీటి నిర్మాణానికి పరిపాలనాపరమైన అనుమతులు ఇచ్చారు. కొన్నిచోట్ల నిర్మాణాలూ మొదలయ్యాయి. ఒక్కో స్కూలుకు దాదాపు రూ.200 కోట్లు ఖర్చు పెట్టబోతున్నారు. అన్ని స్కూళ్లకు కలిపి రూ.21,000 కోట్లను వ్యయంచేయటానికి ప్రణాళికలూ తయారయ్యాయి. భారీ వ్యయమయ్యే ఏ ప్రాజెక్టుకూ స్వంత నిధులను కేటాయించలేని పరిస్థితి ఉండటంతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం విదేశీ, స్వదేశీ అప్పులనూ తీసుకువస్తున్నారు.

ఈ స్కూళ్లల్లో విద్యార్థులను ఎలా కలిపి ఉంచుతారో, అంటే ఒక తరగతిలో అన్ని వర్గాల పిల్లలూ ఉండే విధంగా ఎలాంటి ఏర్పాటుచేస్తారో ఇంకా స్పష్టంకాలేదు. ఇప్పుడున్న వర్గాలవారీ స్కూళ్లను అలాగే కొనసాగిస్తూ ఒకే కాంపౌండ్‌వాల్ పరిధిలోకి వాటిని తీసుకువచ్చినంత మాత్రాన పెద్దగా ప్రయోజనం ఉండదనే వాదనను కొన్ని ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్నాయి. ప్రభుత్వ ఆలోచనే ఇదైతే ఈ వాదనను అంత తేలికగా కొట్టేయలేం. విద్యాబోధనలో విడివిడిగానూ ఆటపాటల్లో మాత్రం కలివిడిగానూ ఉంచే ఏర్పాట్లు అనుకున్న ఫలితాలను ఇవ్వవు. కులరహిత ఆలోచనలనూ, హేతుబద్ధ అభిప్రాయాలనూ విద్యార్థుల్లో కలగచేయటానికి తరగతిగదులు ఉపయోగపడినట్లుగా మిగతావి ఉపయోగపడవు. ప్రబలంగా ఉండే అభిప్రాయాలను ప్రశ్నించే తత్వాన్నీ, కొత్త విషయాల పట్ల జిజ్ఞాసనూ తరగతి గదిలోనే పెంపొందించటానికి ఎక్కువగా అవకాశం ఉంటుంది. ఆటపాటల సమయంలో పోటీయే ప్రధానంగా ఉంటుంది తప్ప ఇతర ఆలోచనలపై అంతగా శ్రద్ధచూపే అవకాశం ఉంటుందని అనుకోలేం. కాస్త మంచి సౌకర్యాలతో మెరుగైన బోధనను అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన రెసిడెన్షియల్ స్కూళ్లు సాధారణ ప్రభుత్వ పాఠశాలలతో పోల్చితే కొంతకాలం ఆశించిన ఫలితాలను ఎంతోకొంత అందించాయి. కానీ క్రమేపీ వాటికీ ఆదరణ తగ్గుతోన్న దృశ్యమే కనపడుతోంది. ఆ స్కూళ్లలోనూ సీట్లు మిగిలిపోతున్నాయి. ప్రమాణాలూ పడిపోతున్నాయి. వీటికి తోడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలనే అడ్డుగోడలు విద్యార్థుల మధ్య స్థిరంగా ఉండటానికి అవి తోడ్పడుతున్నాయన్న వ్యాఖ్యలూ ఎక్కువయ్యాయి. బయట అన్నిరంగాల్లో కులం ఆధారంగా వ్యవహారాలు చేస్తూ, రాజకీయాలనే కులం లెక్కల చుట్టూ తిప్పుతున్న నేపథ్యంలో విద్యకు సంబంధించిన ఒక విభాగంలో కులాల అడ్డుగోడలను కూల్చివేయటమూ అంతతేలిక కాదు. ఈ పరిమితి ఉన్నా విద్యార్థుల్లో వ్యక్తిత్వం రూపొందే దశలో కులం అడ్డుగోడగా మారుతోందని గ్రహించి, దాన్నొక తీవ్రసమస్యగా పరిగణించటం స్వాగతించాల్సిన విషయమే!

పౌరులుగా అందరమూ సమానమన్న భావన పిల్లల్లో కలగటానికి పాఠశాలలకు మించిన వేదిక మరొకటి లేదు. పాఠ్యాంశాలను ఆ లక్ష్యంతో తయారుచేసి, కులం ఆధారంగా ఉండే మన సామాజిక వ్యవస్థతో కలిగే నష్టాన్ని అక్కడ చెప్పగలిగితే దానివల్ల కలిగే మేలు చాలా ఉంటుంది. కానీ మొత్తంగా పాఠశాల విద్యను మనంత దారుణంగా ఏ ప్రజాస్వామ్య దేశంలోనూ నిర్లక్ష్యం చేయలేదు. ప్రపంచంలో ఏ ప్రజాస్వామ్య దేశాన్ని తీసుకున్నా అక్కడ ప్రభుత్వరంగంలోని పాఠశాలలు పటిష్ఠంగా ఉన్న పరిస్థితి స్పష్టంగా కనపడుతుంది. ఏడాదేడాదికి ప్రభుత్వ పాఠశాలను పిల్లలు వదిలేస్తున్న స్థితిని అక్కడ చూడలేం. వ్యక్తిత్వం పాదుకుని అదొక స్థిరత్వాన్ని సంపాదించుకునే దశ వరకూ అన్నివర్గాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే అక్కడ విద్యను అభ్యసిస్తున్నారు. సామాజిక సమానత్వ భావనకు బలమైన పునాదులు అలాగే పడుతున్నాయి. ఆర్థికంగా తారతమ్యాలున్న కుటుంబాల నుంచి వచ్చినా ఒకే పాఠశాలల్లో ఏళ్లపాటు కలిసి చదువుకోవటం వల్ల ఏర్పడిన సాహచర్యంతో ఒకొళ్ల పరిస్థితి మరొకళ్లు సహానుభూతితో అర్థంచేసుకునే వీలుంటుంది. అమెరికా అంటే అంతా ప్రైవేటుమయం అని అనుకుంటాం. కానీ అక్కడ 90శాతం పిల్లలు ప్రభుత్వరంగంలోని పాఠశాలల్లోనే చదువుతున్నారు. పన్నెండో తరగతి వరకూ ఉన్న పాఠశాలలు అక్కడ 1,37,000 ఉంటే, వాటిల్లో 30,500 మాత్రమే ప్రైవేటు స్కూళ్లు. వాటిల్లో చదివే విద్యార్థులు పదిశాతానికి మించరు. ఆ ప్రైవేటు స్కూళ్లు కూడా ప్రభుత్వం, స్థానిక సంస్థలు నిర్దేశించిన నిబంధనల మేరకే నడుస్తాయి. తెలంగాణలోనైనా, ఆంధ్రాలోనైనా 60శాతం మంది పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లోనే చదువుతున్నారు. ప్రైవేటు పాఠశాలలను నిబంధనల ప్రకారం నడిపేలా చూస్తే చాలావరకూ మూతపడతాయి. మొత్తంగా పాఠశాల విద్యలో నాణ్యమైన విద్యను అందించటంలో ప్రభుత్వరంగంతో పాటు ప్రైవేటురంగం కూడా దిగజారేలా ప్రభుత్వ యంత్రాంగం తోడ్పడింది. కొంచెం అటూఇటూగా అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. నిబంధనలమేరకు నడిచేలా ప్రైవేటురంగాన్ని నియంత్రించలేని అసమర్థత ఒక్క విద్యారంగానికే పరిమితం అవ్వలేదు. కానీ విద్యారంగంలో కనపడే ఆ అసమర్థత తెచ్చిపెట్టే విపరిణామాల ప్రభావం చాలాకాలంపాటు ఉంటుంది. ప్రాథమిక విద్యకు కొంచెం మెరుగ్గా ప్రాధాన్యం ఇచ్చిన రెండుమూడు రాష్ట్రాలు మానవాభివృద్ధిలో ముందున్నాయి. కేరళ, తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్‌ను చూస్తే ఇదే అర్థం అవుతుంది. ఈ విషయాన్ని పాతికేళ్ల క్రితమే అమర్త్యసేన్, జాన్‌డ్రేజ్‌లు విశ్లేషించి చెప్పారు. ఇతర ప్రజాస్వామ్యదేశాలైన జర్మనీ (90–92శాతం), స్వీడన్ (85–90శాతం), ఫ్రాన్స్ (80–85శాతం), యునైటెడ్ కింగ్‌డమ్ (93శాతం)ల్లో కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే ఎక్కువ. నెదర్లాండ్స్, బెల్జియం లాంటి దేశాల్లో స్వల్పసంఖ్యలో ఉన్న ప్రైవేటు స్కూళ్లకు కూడా ప్రభుత్వ నిధులు అందుతాయి. అందుకే అవన్నీ నిబంధనలను కచ్చితంగా పాటిస్తాయి. ఆగ్నేయాసియా దేశాలను తీసుకున్నా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించేవారే ఎక్కువ కనపడతారు. సింగపూర్ (90–95శాతం), మలేసియా (80–90శాతం), థాయిలాండ్ (75–85శాతం), ఇండోనేసియా (70–80శాతం) వియత్నాం (95శాతం), ఫిలిప్పీన్స్ (80–90శాతం) లాంటి దేశాలు కూడా భారత్ కంటే చాలా మెరుగైన స్థితిలోనే ఉన్నాయి. జపాన్‌లో అయితే 90శాతం పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుతున్నారు. దక్షిణ కొరియాలో అయితే 98శాతం పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు వెళుతున్నారు. అర్జెంటీనా, బ్రెజిల్, చిలీ, మెక్సికో, కొలంబియా, పెరు లాంటి దేశాల్లో కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే ఎక్కువ. పాఠశాల విద్యకు సముచిత ప్రాధాన్యాన్ని ఇవ్వనందుకు మనం చాలా మూల్యం చెల్లించాం. 1960ల నాటికే పాఠశాల విద్యకు ప్రాధాన్యాన్ని ఇచ్చిన దేశాలు ఆర్థికాభివృద్ధిలో దూసుకువెళ్లాయి. పటిష్ఠంగా పాఠశాల విద్యను పూర్తిచేసుకున్న దేశాల్లో నైపుణ్యం ఉన్న శ్రామికులు తొందరగా తయారవుతారు. ఆ సౌలభ్యం ఉంటే ప్రపంచమార్కెట్‌లో పోటీపడే రీతిలో వస్తూత్పత్తిచేయటానికి సాధ్యమవుతుంది.

## క్రైమ్ నియంత్రణ, రికార్డుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి






**ఎన్‌హెచ్-44పై ట్రాఫిక్ సమస్యలు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలి**
**రాజాపూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి. జానకి**

**మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి):** క్రైమ్ నియంత్రణ, రికార్డుల నిర్వహణలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి. జానకి సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం రాజాపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆమె స్టేషన్ పరిసరాలు, నిర్వహణ, రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాలు, పెండింగ్ కేసులు, రౌడీ షీట్లు, అనుమానితుల జాబితాలు, బైండోవర్ కేసుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నేరప్రవృత్తి కలిగిన వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగిస్తూ, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని చట్టబద్ధంగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెరిగేలా సేవాభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని తెలిపారు. సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి శాఖాపరమైన అవసరాలు, సమస్యలను తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే నేరుగా జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. రాజాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి ఎన్‌హెచ్–44 ఉండటంతో ట్రాఫిక్ రద్దీ, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జడ్చర్ల గ్రామీణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేష్, రాజాపూర్ ఉప పోలీసు అధికారి రాజశేఖర్‌తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదోన్నతిపై బదిలీ అవుతున్న న్యాయమూర్తి కళ్యాణ్ చక్రవర్తికి ఘన సన్మానం

మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొంది బదిలీ అవుతున్న మహబూబ్‌నగర్ జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి కళ్యాణ్ చక్రవర్తికి మంగళవారం మహబూబ్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత మాట్లాడుతూ మహబూబ్‌నగర్ బార్ అసోసియేషన్‌కు మంచి పేరుందని, ఇక్కడ పనిచేయడం అదృష్టంగా భావించాలని అన్నారు. జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి కళ్యాణ్ చక్రవర్తికి న్యాయవాదులు, సహచరుల నుంచి లభిస్తున్న ఆదరణ, అభిమానం ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్‌రావు మాట్లాడుతూ కళ్యాణ్ చక్రవర్తి అందించిన సేవలు మరువలేనివని, ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ కోర్టులో పనిచేయడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, ఇక్కడి నుంచి బదిలీ కావడం బాధ కలిగిస్తోందని అన్నారు. న్యాయవాదులు, న్యాయమూర్తులు అందించిన సహకారం ఎప్పటికీ మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తులు, సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్‌రావు, ప్రధాన కార్యదర్శి డబ్బుల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు పెబ్బేటి వెంకటయ్య, మాజీ అధ్యక్షులు చంద్రమౌళి, అనంతరెడ్డి, అనిల్‌కుమార్, న్యాయవాదుల సంఘం



అధ్యక్షురాలు రోహిణి అయ్యంగార్, ప్రధాన కార్యదర్శి కాంతారెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఎన్.పీ. వెంకటేష్, స్వదేశ్, వై. రవికుమార్ యాదవ్, గడ్డం గోపాల్, సి. రాజేందర్ కుమార్, శర్మ, మల్లారెడ్డి, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## లఖ్‌నవూ అగ్నిప్రమాదం.. 'నాన్నా.. నన్ను కాపాడండి' అంటూ..

మొదటి పేజీ తరువాయి

లఖ్‌నవూ అలీగంజ్ ప్రాంతంలో నిన్న (సోమవారం) భారీ అగ్నిప్రమాదం సంభవించిన సంగతి తెలిసిందే. మూడంతస్తుల భవనంలో మంటలు చెలరేగి 13 మంది విద్యార్థులు సహా మొత్తం 15 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. భవనంలోని మూడో అంతస్తులో యానిమేషన్ కోచింగ్ సెంటర్ ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో ఈ సెంటర్‌లో దాదాపు 30 మంది విద్యార్థులు ఉండగా.. వారిలో 13 మంది సజీవ దహనమయ్యారు. మరో ఐదుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. కొంతమంది విద్యార్థులు ప్రాణభయంతో మొదటి అంతస్తు నుంచి కిందకి దూకగా.. మిగతా వారిని పోలీసులు రక్షించారు. మరోవైపు, ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు యూపీ డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాఠక్ ఆదేశించారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబసభ్యులు, స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమ వారిని కోల్పోయిన బాధలో వారు మాట్లాడిన మాటలు అందరినీ కంటతడి పెట్టిస్తున్నాయి. తన కుమారుడిని గుర్తు చేసుకుంటూ ప్రభ్‌జోత్ సింగ్ అనే వ్యక్తి కన్నీటిపర్యంతం అయ్యారు. 'నా కుమారుడు సుఖ్మణి సింగ్ సోమవారం మధ్యాహ్నం సుమారు 2:15 గంటలకు ఫోన్ చేశాడు. నాన్నా మంటలు వ్యాపించాయి, దయచేసి నన్ను కాపాడండి అన్నాడు. కానీ మేము అతన్ని కాపాడలేకపోయాం' అని ఆవేదన వ్యక్తం చేశాడు. 'దాదాపు రెండున్నర గంటల పాటు భవనాన్ని దట్టమైన పొగ కమ్మేయడంతో మా కుమారుడు లోపలే చిక్కుకుపోయాడు. త్వరగా సహాయం అందుంటే అతను బతికే వాడు. స్థానికులు వీడియోలు తీయకుండా సహాయం చేసి ఉంటే కొంతమందైనా ప్రాణాలతో ఉండేవారు. బహుశా నా కుమారుడూ బతికి ఉండేవాడేమో' అని ఆదిత్య శ్రీవాస్తవ తల్లి పేర్కొన్నారు. మరోవైపు అబ్దుల్ రెహమాన్ మరణంతో అతని కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగిపోయింది. రెహమాన్ అద్దె ఇంట్లో నివసించేవాడని అతని స్నేహితుడు సద్దాం షేక్ తెలిపారు. 'రెహమాన్ తండ్రి పక్షవాతంతో బాధపడుతున్నారు, తల్లి గృహిణి. కుటుంబంలో సంపాదించే ఏకైక వ్యక్తి అతనే. ఇప్పుడు వారి పరిస్థితి ఏంటి?' అని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఓ యువతి తన స్నేహితుడు ఆదిత్యని గుర్తు చేసుకుంది. 'ఆదిత్యకి చాలా మంచి భవిష్యత్తు ఉంది. గత వారమే అతన్ని కలవాలని అనుకున్నా. ఇంతలోనే ఆదిత్య ప్రాణాలు కోల్పోయాడు' అని విలపించింది.

## రియల్ ఎస్టేట్ మార్కెట్ కు మళ్లీ రెక్కలు!

హైదరాబాద్ : హైదరాబాద్ మహానగర శివార్లలోని పర్యావరణ పరిరక్షణ జోన్ అయిన జీవో 111 పరిధిలోని 84 గ్రామాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోకి వచ్చే గ్రామాల్లో ఈ ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయడం లేదా భారీగా సడలింపులు ఇచ్చే అంశంపై ఏర్పాటైన ఉన్నత స్థాయి నిపుణుల కమిటీ నివేదికలను ప్రభుత్వం సుదీర్ఘంగా పరిశీలిస్తోంది. దశాబ్దాలుగా అభివృద్ధికి దూరంగా ఉన్న ఈ ప్రాంతాల్లో గృహ, వాణిజ్య నిర్మాణాలకు వీలుగా కొత్త జోనింగ్ నిబంధనలను తీసుకురావాలనే ప్రతిపాదనలపై సచివాలయ వర్గాల్లో ముమ్మర చర్చలు సాగుతున్నాయి.చారిత్రాత్మక జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ వరద మార్గాలకు, పర్యావరణానికి ఎలాంటి ముప్పు వాటిల్లకుండా బ్యాలెన్స్ పాటించడంపై ఈ వారంలో ఉన్నతాధికారులు కీలక సమీక్షలు నిర్వహించారు. జలాశయాల్లోకి మురుగునీరు చేరకుండా ప్రత్యామ్నాయ డ్రైనేజీ నెట్‌వర్క్ , అత్యాధునిక మురుగునీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటుపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. భవిష్యత్తులో ఈ 1.32 లక్షల ఎకరాల పరిధిలో కేవలం 10 శాతం విస్తీర్ణంలోనే గ్రీన్ బిల్డింగ్స్, లగ్జరీ విల్లా ప్రాజెక్టులకు అనుమతులిచ్చి, మిగిలిన 90 శాతం ల్యాండ్‌ను గ్రీన్ జోన్ లేదా కన్జర్వేషన్ జోన్‌గా ఉంచే వ్యూహంపై అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ సానుకూల పరిణామాలతో పశ్చిమ హైదరాబాద్ పరిసర ప్రాంతాలైన చేవెళ్ల, శంకర్ పల్లి, మొయినాబాద్ బెల్ట్‌లో ల్యాండ్ లావాదేవీలు అకస్మాత్తుగా ఊపందుకున్నాయి. గడిచిన కొద్ది రోజులుగా ఇక్కడి రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగించినట్లు కనిపించినా, జీవో సడలింపుల వార్తలతో ఇన్వెస్టర్లు, పెద్ద పెద్ద డెవలపర్లు మళ్లీ వెంచర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట ఐటీ కారిడార్‌కు అత్యంత సమీపంలో ఉండే వట్టినాగులపల్లి, ఖానాపూర్, జన్వాడ, అజీజ్‌నగర్ వంటి గ్రామాల్లో ఓపెన్ ప్లాట్లు, ఫామ్‌ల్యాండ్స్ కొనుగోలుకు దేశీయ, ఎన్నారై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారు.ఒకవైపు జీవో 111పై ప్రభుత్వ నిర్ణయం సానుకూలంగా వస్తున్నప్పటికీ, కొనుగోలుదారులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. నగరంలో చెరువులు, ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఆక్రమణలపై హైడ్రా' గట్టి నిఘా ఉంచడం, సీసీటీవీల ద్వారా లైవ్ మానిటరింగ్ చేస్తుండటంతో భూముల సరిహద్దుల విషయంలో స్పష్టత ఉన్న వెంచర్లకే మొగ్గు చూపుతున్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అధికారికంగా జీవో సడలింపుల ఉత్తర్వులు జారీ చేస్తే గనుక, ఈ ప్రాంతం హైదరాబాద్‌లోనే అతిపెద్ద ప్రీమియం అండ్ ఎకో–ఫ్రెండ్లీ రియల్ ఎస్టేట్ హాట్‌స్పాట్‌గా మారడం ఖాయమని క్రెడాయ్ ప్రతినిధులు అంచనా వేస్తున్నారు.

## సెల్ఫ్ గోల్ చేసుకుంటున్న కవిత

హైదరాబాద్ : నీ బలం , సామర్థ్యం ఎంతో తెలియాలంటే నీ ప్రత్యర్థిని బట్టే తెలుస్తుంది. అంటే నీవు ఎంచుకునే ప్రత్యర్థిని బట్టే నీ స్థాయి ఖరారవుతుంది. రాజకీయాల్లో ఇది వంద శాతం నిజం. తెలంగాణ రక్షణ సేన పేరుతో రాజకీయం చేస్తున్న కల్వకుంట్ల కవిత ఉద్యమకారిణి తరహా రాజకీయ నేత అయ్యేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఇక్కడే బెడిసికొట్టాయి. తెలంగాణలో కనీస ఉనికి లేని జనసేన పార్టీని ఆమె ప్రత్యర్థిగా ఎంచుకున్నారు. రోజూ పవన్ పై విమర్శలు చేస్తూ.. అదే రాజకీయంగా గడిపేస్తున్నారు.రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తో మూడు రోజుల పాటు సుదీర్ఘంగా మేథోమథనం జరిపి.. తన సరికొత్త పార్టీ స్ట్రాటజీని, భవిష్యత్తు యాక్షన్ ప్లాన్‌ను, ప్రజల్లోకి వెళ్లే వినూత్న లైన్‌ను ఆమె సిద్ధం చేసుకున్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో పెద్ద ప్రచారమే జరిగింది. కానీ, ఆ కాన్సెప్టులను, పీకే ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను ఆమె ఎంతవరకు ఒంటబట్టించుకున్నారనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. పీకే మార్క్ పాజిటివ్ పాలిటిక్స్ ను పక్కనబెట్టి, ఆమె ఎంచుకున్న సరికొత్త పొలిటికల్ లైన్ చూసి సొంత పార్టీ శ్రేణులే ముక్కున వేలేసుకుంటున్నాయి. తెలంగాణ రాజకీయాల్లో సెంటిమెంట్‌ను రగిల్చాలన్నా, రాజకీయంగా మైలేజ్ సాధించాలన్నా ఇప్పటికీ నారా చంద్రబాబు నాయుడును టార్గెట్ చేయడం ఒక సంప్రదాయ ఆయుధంగా వస్తోంది. చంద్రబాబును బూచిగా చూపిస్తే తెలంగాణ సమాజంలో కొంతవరకు పొలిటికల్ అడ్వాంటేజ్ పొందే అవకాశం ఉండేది. కానీ కవిత మాత్రం ఊహించని విధంగా, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేసుకుని తన విమర్శల పదును పెంచారు. తెలంగాణకు, ఇక్కడి రాజకీయ సమీకరణాలకు పెద్దగా సంబంధం లేని పవన్ కల్యాణ్ చుట్టూ కవిత రాజకీయం తిప్పడం వెనుక ఏ రకమైన వ్యూహం ఉందో ఎవరికీ అర్థం కావడం లేదు.పవన్ కల్యాణ్‌పై పోరాటం చేయడం వల్ల కవితకు రాజకీయంగా కలిసి వచ్చే శక్తులు గానీ, సామాజిక వర్గాలు గానీ లేవు. పవన్ కల్యాణ్ ఎక్కడో అన్న మాటలను పట్టుకుని, వాటిని తెలంగాణకు ఆపాదించి, ఇక్కడి ప్రజలను భావోద్వేగాల వైపు రెచ్చగొట్టాలని ఆమె చూస్తున్నారు. దీని ద్వారా తన వ్యక్తిగత బలాన్ని, ఉనికిని పెంచుకోవచ్చని భావిస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో ఆమెకు లభిస్తున్న మద్దతు శూన్యం. పవన్‌ను వ్యతిరేకించడం ద్వారా తెలంగాణలో ఎలాంటి పొలిటికల్ డివిడెండ్స్ రావనే కనీస లాజిక్‌ను కవిత మిస్ అవుతున్నారణ. గతంలో లాగా ఆంధ్రా వర్సెస్ తెలంగాణ అనే అరిగిపోయిన ప్రాంతీయ సెంటిమెంట్ ఆయుధం ఇప్పుడు తెలంగాణ సమాజంలో పెద్దగా పనిచేయడం లేదు. ముఖ్యంగా జెన్–జీ, యువత అభివృద్ధి, ఉపాధిని కోరుకుంటున్నారు తప్ప ఇలాంటి కృత్రిమ వివాదాలను పట్టించుకోవడం లేదు.తెలంగాణలో ప్రస్తుతం ఉనికిలోనే లేని, క్షేత్రస్థాయిలో తమకు శత్రువే కాని పవన్ కల్యాణ్‌ను ఒక పెద్ద విలన్‌గా చిత్రీకరించి, ఆయనపై కవిత చేస్తున్న ఈ శైలి పోరాటం చాలా మందికి అపరిపక్వంగా, తెలివితక్కువతనంగా కనిపిస్తోంది.

# విద్యార్థుల గోల్... మా గొంతు!
# విద్య-ఉద్యోగం-భవిష్యత్తు కోసం పోరాటం





(సమయం ప్రతినిధి) మహబూబ్‌నగర్ : ఏఐసీసీ ఆదేశాల మేరకు విద్యార్థులు,యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై అవగాహన కల్పించేందుకు మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (DCC) అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులు,యువత కోసం ఒక ప్రత్యేక సెమినార్ కార్యక్రమం ఏనుగొండ లోని JJR గార్డెన్స్‌లో నిర్వహించిన సందర్భంగా లిపాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...నీట్ పరీక్షలలో పేపర్ లీకులు, నిరుద్యోగ సమస్యలతో యువత తీవ్ర ఆందోళన చెందుతున్న నేపథ్యంలో,వారి భవిష్యత్తును కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు,ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని అన్నారు.విద్యార్థుల ఆశలు,ఆకాంక్షలను నెరవేర్చే పారదర్శక వ్యవస్థ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు...ఈ కార్యక్రమంలో TGMFC చైర్మెన్ ఒబెదుల్లా కొత్వాల్ గారు,మేయర్ గుమ్మల మమత ,మార్కెట్ కమిటీ ఛైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి ,సత్తూరు చంద్రకుమార్ గౌడ్ ,కార్పొరేటర్లు ప్రవీణ్ టెన్ని ,ఉమర్ కొత్వాల్ ,ఆవేజ్ ,రాములు యాదవ్ ,మక్సుద్ ,చందు యాదవ్ ,మహమ్మద్ రియాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణను తప్పులేకుండా నిర్వహించాలి





మహబూబ్‌నగర్, (సమయం ప్రతినిధి): జూన్ 25 నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎటువంటి తప్పులు, లోటుపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బూత్ స్థాయి అధికారులకు సూచించారు. మంగళవారం హన్వాడ మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన బూత్ స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ వారికి మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 25 నుంచి జూలై 24 వరకు ప్రతి బూత్ స్థాయి అధికారి తన పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి, ఓటర్లకు నమోదు పత్రాలు అందజేసి వారి వివరాలను సేకరించాలని తెలిపారు. ప్రతి నమోదు పత్రంపై ఓటరు తాజా ఫొటోను తప్పనిసరిగా అతికించాలని, వివరాలను కచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. అలాగే ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను సక్రమంగా పూర్తి చేయాలని ఆదేశించారు. 2002 ఓటరు జాబితాను 2025 జాబితాతో పోల్చి వివరాలను పరిశీలించాలని, వ్యత్యాసాలు గుర్తించినట్లయితే సంబంధిత ధ్రువపత్రాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసి సవరణలు చేపట్టాలని పేర్కొన్నారు. పాత, కొత్త జాబితాల మధ్య వ్యత్యాసాల కారణంగా నోటీసులు జారీ అయిన వెంటనే వాటిని సంబంధిత

## బీఎల్‌వోలకు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచన

ఓటర్లకు అందజేసి, అవసరమైన పత్రాలను సేకరించి వివరాలను నవీకరించాలని సూచించారు. మరణించిన లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన ఓటర్ల పేర్ల తొలగింపులో భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని చెప్పారు. ఏ ఒక్క అర్హత కలిగిన ఓటరు ఓటు హక్కును కోల్పోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో మార్పులు అవసరమైన సందర్భాల్లో సరైన ధ్రువపత్రాల ఆధారంగానే సవరణలు చేపట్టాలని తెలిపారు. హన్వాడ మండలంలోని 48 పోలింగ్ కేంద్రాలకు 48 మంది బూత్ స్థాయి అధికారులను నియమించినట్లు మండల తహసీల్దార్ కిష్టా నాయక్ కలెక్టర్‌కు వివరించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై అధికారులకు సమగ్ర శిక్షణ అందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ కిష్టా నాయక్, మండల అభివృద్ధి అధికారి యశోదమ్మ, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సూచికల మెరుగుదలకు శాఖల సమన్వయం అవసరం






కొంగరకలాన్, (సమయం ప్రతినిధి): జిల్లాలో ఆరోగ్య సూచికల మెరుగుదలకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఆరోగ్య సంఘం అధ్యక్షుడు సి. నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో నిర్వహించిన జిల్లా ఆరోగ్య సంఘం సమావేశంలో ఆయన అధ్యక్షత వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ స్వర్ణ కుమారి కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో జిల్లాలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. మాతా-శిశు ఆరోగ్య సేవలు, గర్భిణుల ఆరోగ్య సంరక్షణ, సంస్థాగత ప్రసవాలు, నవజాత శిశువుల సేవలు, టీకాల కార్యక్రమం, పోషకాహార లోప నివారణ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. అధిక ప్రమాద గర్భిణులను గుర్తించి వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన వైద్య సేవలు సకాలంలో అందేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. మాతా-శిశు మరణాల రేటు తగ్గింపునకు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. జిల్లాలో క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వ్యాధి నిర్ధారణ, చికిత్స, పోషకాహార సహాయం, తదుపరి పర్యవేక్షణ సేవలను సమర్థవంతంగా నిర్వహించి ప్రతి రోగి పూర్తి చికిత్స పొందేలా చూడాలని చెప్పారు. జిల్లాను క్షయవ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా,

## జిల్లా ఆరోగ్య సంఘం సమావేశంలో కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలను బలోపేతం చేయడంతో పాటు నిల్వ నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని, దోమల నివారణ కార్యక్రమాలు, మందుల పిచికారీ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ టీకా కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి లక్ష్యాలను పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అర్హులైన బాలికలకు టీకా అందేలా విద్యాశాఖ, మహిళా-శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు కలిసి పనిచేయాలని, జిల్లాలోని ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయ అధికారి డాక్టర్ అనురాగిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఇతర శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో ఏర్పాట్లపై వైద్యారోగ్య శాఖ అధికారి సమీక్ష



ఎదిర, (సమయం ప్రతినిధి): జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు మంగళవారం ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, అక్కడ అందిస్తున్న వైద్య సేవలు, నిర్వహణ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందికి నిర్వహించిన పల్స్ పోలియో వాక్సినేటర్ల పునఃశ్చరణ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28న జననం నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలని ఆయన సూచించారు. అలాగే జూన్ 29, 30 తేదీలలో ఇంటింటి సర్వే నిర్వహించి, పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులను గుర్తించి వారికి టీకా అందించాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఇతర ఆరోగ్య కార్యక్రమాల అమలుపై కూడా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎదిర వైద్యాధికారి డా. నరేశ్ చంద్రతో పాటు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కుమ్మరివాడను సందర్శించిన డా. శ్రీనివాసులు, పల్స్ పోలియో కార్యక్రమానికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై స్థానిక వైద్యాధికారి డా. తస్లీమా ఫర్హాత్‌తో చర్చించి వివరాలు తెలుసుకున్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ కార్మికులు కేక్ కటింగ్**



నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి : నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారశీ నాగర్ కర్నూల్ బస్ స్టేషన్ ఆవరణలో TGSRTC కార్మికులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు భాష, జె డి నాయక్, అర్జున్, ఆర్ఎ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర బదిలీలకు గ్రీన్ సిగ్నల్...

హైదరాబాద్ : ఏపీ, తెలంగాణ రాష్ట్రాల విభజన అనంతరం పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల అంతర్‌రాష్ట్ర బదిలీల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఏపీలో పనిచేస్తున్న 891 మంది ఉద్యోగులు తెలంగాణకు శాశ్వత బదిలీ కోరుతూ సుముఖత వ్యక్తం చేయగా, వారి జాబితాను ఏపీ ప్రభుత్వం తెలంగాణకు పంపించింది. ఈ ప్రతిపాదనకు తెలంగాణ ప్రభుత్వం అంగీకారం తెలిపితే దాదాపు 12 ఏళ్లుగా కొనసాగుతున్న ఉద్యోగుల సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉంది. ఇదే సమయంలో రాష్ట్రస్థాయి కార్యాలయాల ఉద్యోగులకు వారంలో ఐదు రోజుల పనిదినాల విధానాన్ని మరో ఏడాది పొడిగిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల అంతర్‌రాష్ట్ర బదిలీల ప్రక్రియ మళ్లీ తెరపైకి వచ్చింది. రెండు రాష్ట్రాల విభజన తర్వాత విభజన చట్టం ప్రకారం శాశ్వత ప్రాతిపదికన ఏపీలో పని చేస్తున్న 891 మంది ఉద్యోగులు తెలంగాణకు శాశ్వత ప్రాతిపదికన వెళ్లేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు ఏపీలో పని చేస్తున్న 891 మంది ఉద్యోగుల జాబితాను ఏపీ ప్రభుత్వం తాజాగా తెలంగాణకు పంపింది.

# రైతులు సహజవంతమైన పంటలను పండించాలి: ఎమ్మెల్యే

**రైతాంగం పూర్వ వైభోగం రావాలి...**
**మహిళల అభ్యున్నతకు కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం...**
**విత్తన మేళా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ...**





(సమయం ప్రతినిధి): ఈరోజు గద్వాల నియోజకవర్గంలోని గద్వాల మండల పరిధి మేళ్లచెరువు గ్రామం నందు రైతు వేదిక లో మేళా విత్తన మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యేకి సర్పంచ్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. విత్తన మేళా ను రిబ్బన్ కటింగ్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు.రైతుల కొరకు విత్తన మేళా స్టాల్స్ ను ఎమ్మెల్యే పరిశీలన చేశారుఎమ్మెల్యే గశ్రీ చేతులమీదుగా రైతులకు విత్తనాల ప్యాకెట్లను అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతుల వ్యవసాయ రంగం అభివృద్ధి చెందిన కొరకు కృషి చేయడం జరుగుతుంది రైతుల కొరకు ప్రత్యేకంగా విత్తన మేళా ప్రతి నియోజకవర్గంలో రైతు వేదిక దగ్గర నిర్వహించడం జరుగుతుంది అని తెలపారు. వ్యవసాయం కోసం రైతులు ఫర్టిలైజర్ ను వాడి రైతులు వ్యవసాయంను పండించడం జరుగుతుంది. దీనివల్ల మనకు ఆరోగ్య సమస్యలు రావడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు రైతులు తమ పొలాలలో సహజసిద్ధమైన విత్తనాలను వాడి మంచి పంటలు పండించాలి అప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉండడం జరుగుతుంది.గతంలో గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయదారులు సహజసిద్ధమైన ఎరువులతో పంటలు పండించడం జరిగినది. 70, 80 ఏళ్ల వృద్ధులు కూడా ఆరోగ్యంగా ఉండడం జరుగుతుంది. ఇప్పుడు మనం పండిస్తున్న పంటలు ఫర్టిలైజర్ తో విషపూరమైనకంగా ఉండడంతో 30 ఏళ్లకే ప్రతి ఒక్కరికి మోకాళ్ల నొప్పులు అదేవిధంగా రకరకాల వ్యాధులతో ఇబ్బంది పడడం జరుగుతుంది. క్యాన్సర్ అని మహమ్మారి గతంలో ఎవరికి తెలియదు కానీ ఇప్పుడు ప్రతి ఊరిలో ఒకరిద్దరు క్యాన్సర్ రోగులు ఉన్నారు. కాబట్టి ఫర్టిలైజర్ వాడి పంటలు పండించడం మానుకోవాలి సహజసిద్ధమైన ఎరువులతో పంటలు పండించాలి నేల కూడా సారవంతంగా ఉంటుంది. మనం పండించిన ఎక్కడ భూమిలో కూడా మంచి పంట లభిస్తుంది అప్పుడు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సాధ్యమవుతుందని తెలిపారు.ప్రతి ఒక రైతు రాబోయే రోజుల్లో కచ్చితంగా సహజ సిద్ధమైన ఎరువులతో విత్తనాలతో అధికారులు సూచించేవాటి సూచనలు పరికరహించుకొని తమ పంటలను పండించుకోవాలని కోరారు గత సంవత్సరం మే నెలలోనే వర్షాలు రావడం జరిగింది కానీ ఇప్పుడు జూన్ నెల అయినా కూడా వర్షాలు రావడం లేదు ఇబ్బందిగా ఉన్నది అయినా కూడా రైతులకు నీటిని అందించడానికి ప్రభుత్వం తరపున కృషి చేస్తామని తెలిపారు.

అదేవిధంగా మహిళలకు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తూ మహిళా సంఘాలలో సభ్యులు ఉన్నవారికి వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుంది అదే మహిళలు కూడా ఆర్థికంగా బలోపేతం చెందాలని గద్వాల మండల పరిధిలో గద్వాల డిపో బస్సులు మహిళా సంఘం ద్వారా వచ్చిన ఆదాయాన్ని మహిళా సంఘాలలో డిపాజిట్ చేయడం జరుగుతుంది అలాగే ఒక సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి కేటాయించడం జరిగింది దీని ద్వారా వచ్చే లాభంలో మహిళా సంఘాల అందించడం జరుగుతుంది అప్పుడు మహిళలు కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సాధ్యమవుతుందని తెలిపారు.

రైతుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం రైతుల అభ్యున్నత కోసం కృషి చేయడం జరుగుతోందన్నారు.. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, సర్పంచ్ రాముడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు నరసింహారెడ్డి, నాయుడు, గంగాధర్ గౌడ్, మస్తాన్, కిట్టు, పూడూరు చిన్నయ్య, రమేష్ నాయడు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రాజేశ్వరి, నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.







# జర్నలిస్టులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించాలి

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వినతి**



**ఖమ్మం, (సమయం ప్రతినిధి):** జర్నలిస్టులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నైతిక విలువలు, డిజిటల్ మీడియా నైపుణ్యాలపై ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (హెచ్-2843) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్‌ను మంగళవారం కలెక్టరేట్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఫెడరేషన్ వ్యవస్థాపకులు మామిడి సోమయ్య రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షుడు నానబాల రామకృష్ణ, జిల్లా కార్యదర్శి అర్వపల్లి నాగేష్ ఆధ్వర్యంలో ప్రతినిధులు కలెక్టర్‌ను కలిసి తమ విజ్ఞప్తిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిజంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెరిగిందని, వార్తల నిజానిజాలను నిర్ధారించడం, సామాజిక మాధ్యమాల్లో వ్యాపించే తప్పుడు ప్రచారాన్ని గుర్తించడం వంటి అంశాలపై జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ అవసరమని తెలిపారు.

**వారు చేసిన ప్రధాన డిమాండ్లు:**

జర్నలిస్టులకు ఆధునిక జర్నలిజం విధానాలపై శిక్షణ ఇవ్వాలి.
ఒకే స్మార్ట్‌ఫోన్‌తో నాణ్యమైన వార్తలు, ఇంటర్వ్యూలు, వీడియోలు రూపొందించే విధానాలను నేర్పించాలి.
కృత్రిమ మేధస్సు ఆధారిత సాధనాల వినియోగంపై అవగాహన కల్పించాలి.
తప్పుడు వార్తలను గుర్తించే నైపుణ్యాలు పెంపొందించాలి.
గణాంకాల ఆధారిత సమాచారాన్ని ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించే విధానాలపై శిక్షణ అందించాలి.
వార్తలను సమతుల్య దృక్పథంతో పరిశీలించే బాధ్యతను గుర్తు చేయాలి.
సమాచార మూలాల గోప్యతను కాపాడే నైతిక విలువలపై అవగాహన కల్పించాలి.

కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, మామిడాల వీరబాబు, టిబిజేఏ జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా, జిల్లా కార్యదర్శి కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు అమరబోయిన ఉపేందర్, సంయుక్త కార్యదర్శి కరుణాకర్ సుదగాని, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు గంటేల కుమార్, టిబిజేఏ నగర అధ్యక్షుడు ఎలుగోటి వెంకట్, సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్, కప్పల మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మిచెడులో 15 మందిపై పిచ్చికుక్క దాడి

**గద్వాలలో 15 రోజుల క్రిందట పిచ్చికుక్క దాడి చేసి 20 మందిని గాయపరచిన ఘటన మరువక ముందే మరోసారి పిచ్చికుక్క దాడి మున్సిపల్ అధికారులు, జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలి**



**జోగులాంబ గద్వాల్ జిల్లా:** గద్వాల్ పట్టణం, జమ్మి చెడు లో (4వ, 5వ,వార్డ్ లో ) 15 మంది పై దాడి చేసి కరిచిన పిచ్చి కుక్క. గాయపడిన వారిని మహబూబ్ నగర్, గద్వాల ఆసుపత్రి కి తరలింపు. కుక్కను చంపేందుకు కోసం గాలిస్తున్న కాలనీవాసులు. గద్వాల జిల్లా కేంద్రంలో 15 రోజుల క్రిందట నల్లకుంట, కృష్ణవేణి చౌక్, గంజిపేటలో 20 మందిని పిచ్చికుక్క కరిచిన సంఘటన మరువకముందే మరోసారి ఈ రోజు ఉదయం జమ్మిచెడులో 15 మందిపై పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచిన విషయంలో మున్సిపల్ అధికారులు, జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని కాలనీవాసులు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# గద్వాల పట్టణ అభివృద్ధిపై స్పందించని మున్సిపల్ యంత్రాంగం?





గద్వాల : గద్వాల పట్టణంలో కొత్త మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడి నాలుగు నెలలు పూర్తవుతున్నప్పటికీ, ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతుల కల్పనలో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని అనేక వార్డుల్లో వీధిలైట్లు పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఒక్క కొత్త బల్బు కూడా ఏర్పాటు కాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు భయాందోళనల మధ్య రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, ఎక్కడికక్కడ మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దోమల సమస్య రోజురోజుకూ పెరుగుతోందని ప్రజలు వాపోతున్నారు. దోమల నివారణ చర్యలు ఏమయ్యాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఫాగింగ్, యాంటీ లార్వా కార్యక్రమాలు కనిపించడం లేదని అంటున్నారు. మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధిలైట్లు వంటి ప్రాథమిక అవసరాలపైనే ప్రజలు ఆధారపడుతున్నప్పటికీ, వాటి నిర్వహణలో నిర్లక్ష్యం కనిపిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి. "గద్వాలకు మున్సిపల్ కమిషనర్ ఉన్నారా? ఉంటే పట్టణ సమస్యలపై ఎందుకు స్పందించడం లేదు?" అనే ప్రశ్నలు ప్రజల మధ్య చర్చనీయాంశంగా మారాయి. మరోవైపు, ఆయా వార్డుల కౌన్సిలర్లు కూడా నిధుల కొరత, అధికారుల సహకారం లేకపోవడం వల్ల ప్రజల సమస్యలను పరిష్కరించలేక అయోమయ పరిస్థితిలో ఉన్నారని తెలుస్తోంది. ప్రజల తరపున జిల్లా కలెక్టర్ , సంబంధిత ఉన్నతాధికారులు గద్వాల మున్సిపాలిటీ పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తులు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలో వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థ, దోమల నివారణ చర్యలు, పారిశుద్ధ్యం, మంచినీటి వసతుల కల్పనకు తక్షణ చర్యలు చేపట్టాలని గద్వాల ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రశ్న ఒక్కటే – ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎక్కడ? పట్టణ సమస్యల పరిష్కారం ఎప్పుడు? ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ కౌన్సిల్, సంబంధిత అధికారులు మేల్కొని గద్వాల పట్టణ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్యలపై అధికారులు స్పందించి, గద్వాల పట్టణానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని,స్థానికులు కోరుతున్నారు.

# ప్రజాస్వామ్య బలోపేతానికి ఖచ్చితమైన ఓటరు జాబితా : జిల్లా కలెక్టర్









వనపర్తి : ఓటరు జాబితాలో ఖచ్చితత్వం, పారదర్శకత మరియు విశ్వసనీయతను మరింత బలోపేతం చేయడమే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. చనిపోయిన వ్యక్తుల పేర్లు, డబుల్ ఓట్లు, అనర్హ నమోదులను గుర్తించి తొలగించడం ద్వారా నిజమైన అర్హ ఓటర్లతో కూడిన స్వచ్ఛమైన ఓటరు జాబితాను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్ఠతకు నాణ్యమైన ఓటరు జాబితా ఎంతో అవసరమని, అందుకు ప్రతి పౌరుడు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలలో భాగంగా మంగళవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో 2కే రన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనాతో కలిసి జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అయిన ఓటరు జాబితా శుద్ధీకరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం నుండి ప్రారంభమైన 2కే రన్ కొత్త బస్టాండ్ మీదుగా పాలిటెక్నిక్ కళాశాల వరకు వెళ్లి తిరిగి కళాశాల మైదానానికి చేరుకుంది. ఈ ర్యాలీలో ప్రజాప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధ్యాపకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు అత్యంత విలువైనది. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవడం, వివరాలను సరిచూసుకోవడం ఎంతో అవసరమన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఎన్నికల వ్యవస్థను

**చనిపోయిన వారి పేర్లు డబుల్ ఓట్ల తొలగింపుకు ప్రత్యేక సవరణ కార్యక్రమం**
**ఖచ్చితమైన ఓటరు జాబితా నిర్మాణమే ఎస్ఐఆర్ ప్రధాన లక్ష్యం**
**కలెక్టర్, అదనపు ఎస్పీ జెండా ఊపి ప్రారంభించిన 2కే రన్**

మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దే ఒక కీలక కార్యక్రమం. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన రాజ్యాంగబద్ధ హక్కు. ప్రతి అర్హత కలిగిన పౌరుని పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం, మరణించిన వారి పేర్లు తొలగించడం, చిరునామా మారిన వారు మరియు ఇతర వివరాలలో మార్పులు జరిగిన వారు వాటిని సరిచేసుకోవడం చాలా అవసరం. ఖచ్చితమైన ఓటరు జాబితా ద్వారానే స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించడం సాధ్యమవుతుంది.ప్రజలందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలి. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవడానికి ముందుకు రావాలి. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలంటే ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రజల భాగస్వామ్యంతోనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని, ఓటరు జాబితా శుద్ధీకరణలో ప్రతి ఒక్కరూ చురుకైన పాత్ర పోషించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రతి పౌరుని రాజ్యాంగబద్ధమైన హక్కు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన పెంచుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులను కూడా




చైతన్యపరచాలి. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పౌరుడి పాత్ర అమూల్యమైనదని ఆయన అన్నారు. 2కే రన్‌లో యువత, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి, సూర్య ప్రకాష్, ఆర్డీవో, సుబ్రహ్మణ్యం, సిపిఓ హరికృష్ణ, వనపర్తి డిఎస్పీ, గిరిబాబు , వనపర్తి సిఐ సుగంధరత్నం, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత,ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ విజయవంతం - ఏబీవీపీ



ఆత్మకూరు : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పాఠశాలల బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ నియంత్రణ, విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఈ బంద్ నిర్వహించబడింది.

**ఈ సందర్భంగా ఏబీవీపీ**

తెలగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించినప్పటికీ, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, యూనిఫాంలు మరియు పాఠ్యపుస్తకాల పంపిణీలో జాప్యం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని అన్నారు.

రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 వేల పాఠశాలలను మూసివేస్తామన్న ప్రకటనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం గ్రామీణ, ఆదివాసీ, గిరిజన, దళిత మరియు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

మరోవైపు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నియంత్రణ చర్యలు తీసుకోవడంలో విఫలమైందన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపును కచ్చితంగా అమలు చేయాలని కోరారు.

27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 వేల పాఠశాలలను మూసివేస్తామన్న ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపును పకడ్బందీగా అమలు చేయాలని ఖాళీగా ఉన్న MEO, DEO, టీచింగ్ మరియు నాన్-టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, యూనిఫాంలు పాఠ్యపుస్తకాలను వెంటనే అందించాలని గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించి, నాణ్యమైన భోజనం అందించాలని జాతీయ విద్యా విధానం (NEP-2020) అమలు చేయాలి.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలని ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలను నిషేధించాలన్నారు. ప్రభుత్వం విద్యా రంగ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని ఏబీవీపీ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలశీ గణేష్ అధ్యక్షులు అనిల్ మరియు నవీన్ మరియు రఘు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆసరా పెన్షన్ల పంపిణీకోసం అదనంగా బీసీ పాయింట్ ఏర్పాటు చేయాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు యస్. అజయ్.



అమరచింత : అమరచింత మున్సిపాలిటీ పరిధిలోని ఆసరపింఛన్ లబ్ధిదారులు దాదాపు 2800 మంది ఉన్నారని తెలిపారు ప్రతి నెల వందల మంది పెన్షన్లు తీసుకునేందుకు వృద్ధులు వికలాంగులు.ఒంటరి మహిళలు.బీడీ కార్మికులు చేనేత కార్మికులు వివిధ రకాల పెన్షన్ దారులు ప్రతినెల ప్రభుత్వం వారి అకౌంట్లలో డిపాజిట్ చేయగా. అమౌంట్ విత్ డ్రా చేయడం కొరకు ప్రజలు బ్యాంకు చుట్టూ తిరిగి పడిగాపులు కాసే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులో వెళ్లి ఓచర్ రాసి లైన్ పద్ధతిలో ఉండటం వల్ల గంటల తరబడి సమయం పడుతుందని. వృద్ధులు. వికలాంగులు వేచి ఉండలేరని కావున అమరచింతలొ ఒకే ఒక్క బీసీ పాయింట్ ఏమాత్రం సరిపోదని అదనంగా మరొక బీసీ పాయింట్. (బిజినెస్ కారస్పాండేశీట్). ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను తెలుపుతూ యూనియన్ బ్యాంక్ మేనేజర్ డి.గురుకి వినతిపత్రం అందజేయడం జరిగింది. దీనికి స్పందించిన మేనేజరు జోనల్ అధికారికి రెఫర్ చేసి సమస్యను పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. బ్యాంకులో వెళ్లి తీసుకోవాలంటే వృద్ధులు వికలాంగుల వేలిముద్రలు ఉండడంతో నామి నిధి ఎవరిదో ఒకరిది అకౌంట్ నెంబరు వారి సంతకం కావాల్సిన పరిస్థితి ఉందని కావు న ఇన్ని ప్రయాసాలు ప్రజలు భరించలేని పరిస్థితిలో ఉన్నారని కనుక వెంటనే మరొక బీసీ పాయింట్ ఏర్పాటు చేసి పింఛన్ దారుల సమస్యలను పరిష్కరించాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లచ్చన్న జాషువా నవీన్. వెంకటన్న. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు షాక్.. బీఆర్ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్ కృష్ణయ్య

దేవరకద్ర, (సమయం ప్రతినిధి): దేవరకద్ర నియోజకవర్గంలోని భూత్పూర్ మండలం పాత మొల్గర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో జరిగిన కార్యక్రమంలో కృష్ణయ్యకు పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తోందని, పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కృష్ణయ్య చేరికతో పాత మొల్గర గ్రామంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన కృష్ణయ్య మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం, ఆల వెంకటేశ్వర్ రెడ్డి సేవలకు ఆకర్షితుడై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన పథక కార్మికులకు రూపాయలు మూడు వేల నుండి 14 వేల జీతం పెంచాలి

హైదరాబాద్ ప్రజా భవన్‌లో చైర్మన్ చిన్నారెడ్డికి టి యు సి ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో సుమారు 54 వేల మంది మధ్యాహ్న భోజన పథక కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి గౌరవ వేతనం పేరుతో కేవలం 3000 రూపాయలు చెల్లిస్తున్నారు. ఆ జీతం కూడా ఐదు నుంచి ఆరు నెలల ఆలస్యంతో వస్తున్నాయి. ఈరోజు టి యు సి ఐ అనుబంధ ప్రోగ్రెసివ్ మధ్యాహ్నం భోజన పథక కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రజా భవన్లో చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి కి అన్ని జిల్లాల కార్మికులతో వినతి పత్రం ఇవ్వడం అయినది. ఈ సందర్భంగా వేతనాల పెంపు పై రాష్ట్ర ప్రభుత్వానికి , ఇన్సూరెన్స్ బీమా సౌకర్యంపై కేంద్ర ప్రభుత్వ కార్మిక శాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుండి లేఖ పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి పియుసిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ మధ్యాహ్న భోజన పథక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదులు పాల్గొని ప్రసంగించారు. ప్రధానంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు చెల్లించే 3,000 వేతనం తీవ్ర అగౌరవపరిచేదని , రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన జీవో ఆరు ప్రకారం 14 వేల రూపాయలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని గుడ్డు ,గ్యాస్ రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా సప్లై చేయాలని వేతనాలు ప్రతినెలా చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలంటే ఒక్కో విద్యార్థికి చొప్పున 20 రూపాయలు చెల్లించినప్పుడే నాణ్యమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందివ్వగలుగుతారని అదేవిధంగా ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం తీర్చే డిమాండ్స్ ని పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన చేపట్టాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పర్వీనా బేగం పద్మమ్మ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## విత్తనమేళా ప్రారంభించిన బిజ్వారం సర్పంచు శైలజ శ్రీనివాస్ రెడ్డి



గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని బిజ్వారం రైతు వేదికలో విత్తనమేలను ప్రారంభించిన బిజ్వారం గ్రామ సర్పంచ్ వివిధ కంపెనీల వర్రీ, పత్తి విత్తనాలు ప్రదర్శనలు పెట్టడం జరిగింది. రైతులకు అవసరమైన విత్తనాలను మల్దకల్ గద్వాల్ ఎక్కడో పోయి తెచ్చుకున్నట్టుగా రైతులు అందరూ అవసరమైన విత్తనాలను మన రైతు వేదికలో తీసుకోగలరన బిజ్వరం గ్రామ సర్పంచ్ రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, వాడు నెంబర్లు, అగ్రికల్చర్ AEO సానియా రైతులు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జోగులాంబ గద్వాలే మా లక్ష్యం: ఎస్పీ టి. శ్రీనివాసరావు

(సమయం ప్రతినిధి గద్వాల) : అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని (జూన్ 26) పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అనంతపురం గ్రామశీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రూరల్ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక మరియు చట్టపరమైన నష్టాలపై ఆయన విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జోగులాంబ గద్వాల్ జిల్లాను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమన్నారు. ఇందుకోసం జిల్లావ్యాప్తంగా ప్రత్యేక నిఘా, ముమ్మర తనిఖీలతో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షణిక ఆనందం కోసం గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు బానిసలైతే విద్యాభ్యాసం, కెరీర్, కుటుంబ జీవితం పూర్తిగా నాశనమవుతాయని హెచ్చరించారు. సరదాగా మొదలయ్యే చిన్న అలవాటే చివరకు జీవితాన్ని చీకట్లోకి నెట్టేస్తుందన్నారు. మాదకద్రవ్యాల



వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా జ్ఞాపకశక్తి, ఏకాగ్రత లోపించి తీవ్ర ఆందోళనకు గురవుతారని ఎస్పీ తెలిపారు. మత్తుకు బానిసైన వారు సులభంగా నేరాల వైపు ఆకర్షితులయ్యే ప్రమాదం ఉందన్నారు. ఎవరైనా డ్రగ్స్ రవాణాకు లేదా

**మత్తుకు 'నో' చెప్పండి..**
**భవిష్యత్తును బంగారంగా మార్చుకోండి.**
**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల- అనంతపురంలో**
**విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు.**

విక్రయాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని, ఇలాంటి కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్య, విదేశీ ప్రయాణాల వంటి అవకాశాలు పూర్తిగా గల్లంతవుతాయని స్పష్టం చేశారు. పాఠశాలలు, నివాస ప్రాంతాల్లో గంజాయి అమ్మేవారి సమాచారాన్ని వెంటనే డయల్-100కు గానీ, పోలీసులకు గానీ అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. విద్యార్థులు చదువు, క్రీడలు, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. అనంతరం గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గద్వాల సీఐ టంగుటూరి శ్రీను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమన్న, ఉపాధ్యాయ బృందం, రూరల్ పోలీస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్ నిత్య వెంకటేష్, ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు మరియు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## ఏబీవీపీ పిలుపుతో దేవరకొండలో విజయవంతమైన పాఠశాలల బంద్

### డిఆర్ఎస్ ప్రైవేట్ పాఠశాల ఫర్నిచర్ ధ్వంసం చేసిన - ఏబీవీపీ



దేవరకొండ, (సమయం ప్రతినిధి) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్రవ్యాప్త పాఠశాలల బంద్ పిలుపు మేరకు ఈరోజు ఏబీవీపీ దేవరకొండ శాఖ పరిధిలో ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలలు విజయవంతంగా బంద్ నిర్వహించబడ్డాయి. ఇందులో భాగంగా దేవరకొండ పరిధిలోని డిఆర్ఎస్ అనే ఒక్క ప్రైవేట్ యాజమాన్యం సమాచారా లోపంతో పాఠశాల నడపగా అక్కడికి ఏబీవీపీ కార్యకర్తలు వెళ్లి పాఠశాల ఫర్నిచర్ ధ్వంసం చేయడం జరిగింది. అదేవిధంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ వెలమల గోపీచంద్ మాట్లాడుతూ, విద్యార్థుల హక్కులు మరియు నాణ్యమైన విద్య కోసం ఏబీవీపీ. నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**డిమాండ్స్**

- 27,000 ల ప్రభుత్వ స్కూళ్లలో 23,000 ల స్కూళ్లను మూసివేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలి.
- ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో విచ్చలవిడి ఫీజుల దోపిడిని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి.
- ఖాళీగా ఉన్న ఎం ఈ ఓ, డి ఈ ఓ పోస్టులతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే యూనిఫామ్స్ వెంటనే అందించాలి.
- గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలి. ఫుడ్ పాయిజన్ కి తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి.
- ప్రైవేట్ స్కూల్ మేనేజ్ మెంట్ల ఆధ్వర్యంలో నడుస్తున్న బుక్స్, యూనిఫామ్స్ విక్రయాలను నిషేధించాలి.
- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ స్కూళ్ళలో "బ్రేక్ ఫాస్ట్" స్కీమ్ తక్షణమే అమలు చేయాలి.
- విద్యార్థుల సమస్యలు పూర్తిగా పరిష్కరించే వరకు ఏ బీ వీ పీ .ఆధ్వర్యంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర జాయింట్ సెక్రెటరీ గుండాల శివరామరాజు, యలమల హేమ సుందర్, లింగాల రాకేష్, ఇస్లావత్ రామ్ చరణ్, సాయి, బిట్టు, హరి, అరవింద్, శివ, రోహిత్, రాము తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులు





హైదరాబాద్, (సమయం ప్రతినిధి): డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన దినోత్సవం సందర్భంగా నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "ఒక దేశం - ఒక జెండా - ఒక రాజ్యాంగం" అనే మహోన్నత సిద్ధాంతాన్ని విశ్వసించిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారతదేశ సమగ్రత, సార్వభౌమత్వం, జాతీయ ఐక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత అని కొనియాడారు. దేశ ప్రయోజనాల కోసం ఆయన చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయిందన్నారు. ఆయన దేశభక్తి, ధైర్యసాహసాలు, అంకితభావం నేటికీ ప్రతి భారతీయుడికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. జాతీయ సమైక్యత కోసం ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ శతశత నమనాలు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్లు విద్యాసాగర్ రావు, బండారు దత్తాత్రేయ, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, శాసనసభ్యుడు కటిపల్లి వెంకటరమణారెడ్డి, శాసన మండలి సభ్యుడు మాల్కా కొమురయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ విజయవంతం - ఏబీవీపీ

దేవరకొండ: నేరేడుగొమ్ము, (సమయం ప్రతినిధి) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన పాఠశాలల బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ నియంత్రణ, విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఈ బంద్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నేరేడు గుమ్ము కమిటీ నాయకులు మాట్లాడుతు, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో విద్యకు ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించినప్పటికీ, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, యూనిఫాంలు మరియు పాఠ్యపుస్తకాల పంపిణీలో జాప్యం వంటి సమస్యలు కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 వేల పాఠశాలలను మూసివేస్తామన్న ప్రకటనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం గ్రామీణ, ఆదివాసీ, గిరిజన, దళిత మరియు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నియంత్రణ చర్యలు తీసుకోవడంలో విఫలమైందన్నారు. ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, విద్యాహక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపును కచ్చితంగా అమలు చేయాలని కోరారు.

**డిమాండ్లు:**

27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 వేల పాఠశాలలను మూసివేస్తామన్న ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి. విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం ఉచిత సీట్ల కేటాయింపును పకడ్బందీగా అమలు చేయాలి.



ఖాళీగా ఉన్న. ఎం ఈ ఓ, డి ఇ ఓ, టీచింగ్ మరియు నాన్-టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, యూనిఫాంలు మరియు పాఠ్యపుస్తకాలను వెంటనే అందించాలి. గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించి, నాణ్యమైన భోజనం అందించాలి. జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి-2020) అమలు చేయాలి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలి. ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలను నిషేధించాలి. ప్రభుత్వం విద్యా రంగ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని ఏబీవీపీ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఐతరాజు కొండలు (శివాజీ),బోడ వంశీ యాదవ్, భూషారాజు రాకేష్, నాగిళ్ళ నిఖిల్,బోడ రాకేష్ కుమార్ యాదవ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సర్కార్ ప్రోగ్రెస్ రిపోర్ట్ - ఆ శాఖతో మొదలు

విజయవాడ : ఏపీలో రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న కూటమి సర్కార్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించిన ప్రభుత్వం.. ఇందులో భాగంగా ప్రోగ్రెస్ రిపోర్టుల్ని విడుదల చేయబోతోంది. ఈ రెండేళ్లలో కీలకమైన 10 రంగాల్లో ఏం సాధించారన్న దానిపై ఈ నివేదికలు ఉండబోతున్నాయి. వీటిలో తొలి నివేదికను విద్యుత్ శాఖపై ఇవాళ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విడుదల చేస్తున్నారు. రాష్ట్రంలో రెండేళ్ల పాలన తర్వాత కూడా ప్రభుత్వ శాఖల పనితీరు విషయంలో ప్రజల్లో పూర్తి సంతృప్తి కనిపించడం లేదు. దీంతో ఆయా శాఖల్ని ఈ రెండేళ్లలో తామేం చేశారో చెప్పుకునేలా సీఎం చంద్రబాబు ఈ నివేదికల్ని విడుదల చేయిస్తున్నారు. వీటి ద్వారా ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన విజయాల్ని శాఖల వారీగా చెప్పుకునేందుకు వీలుంటుంది. కీలక మైన శాఖల నివేదికల్ని మాత్రం సీఎం చంద్రబాబు స్వయంగా విడుదల చేసే అవకాశం ఉంది. విద్యుత్ శాఖపై సమీక్షలో ఈ రెండేళ్లలో కరెంటు ఛార్జీలు పెంచకపోవడం, అప్పటికే ఉన్న ఛార్జీల్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు, రాష్టంలో విద్యుత్ సరఫరా తీరు, వ్యవసాయ విద్యుత్, ఇతర రంగాలకు ఇస్తున్న విద్యుత్ ను మెరుగుపర్చడం వంటి పలు అంశాల్ని ప్రస్తావిస్తున్నట్లు సమాచారం. ఈ నివేదికల విడుదల ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూల స్పందన వస్తుందని చంద్రబాబు ఆశిస్తున్నారు. దీంతో ప్రోగ్రెస్ రిపోర్టుల విడుదల కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోవాలని మంత్రులకు సీఎంవో నుంచి ఫోన్లు వెళ్లినట్లు తెలుస్తోంది.

# బాలికల భద్రతే సమాజ భవిష్యత్తుకు భరోసా : డిసిఆర్బి, డిఎస్పీ



**ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో షీ టీమ్, ఏహెచ్‌టీయూ, భరోసా అవగాహన**
**మహిళలు, బాలికల రక్షణకు పోలీసుశాఖ పలు ప్రత్యేక సేవలు**
**సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలపై విద్యార్థినులకు అవగాహన**

వనపర్తి : మంగళవారం రోజు వనపర్తి జిల్లా షీ టీమ్, ఏహెచ్‌టీయూ (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్), భరోసా కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమానికి వనపర్తి డిసిఆర్బి డీఎస్పీ బాలాజీ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు మహిళల భద్రత, బాలికల రక్షణ, సైబర్ నేరాల నివారణ, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాల నిర్మూలన తదితర అంశాలపై విద్యార్థినులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... మహిళలు మరియు బాలికలపై జరిగే ఈవ్‌టీజింగ్, వేధింపులు, స్టాకింగ్, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని, అటువంటి సందర్భాల్లో వెంటనే షీ టీమ్, మహిళా హెల్ప్ డెస్క్ లేదా అత్యవసర సేవలను సంప్రదించాలని సూచించారు. విద్యార్థినులకు టీ-సేఫ్ (౧-ఝుటవ) యాప్ వినియోగం, షీ టీమ్ సేవలు, మహిళా హెల్ప్ డెస్క్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ (ERSS-112) సేవల గురించి వివరించారు. అలాగే మానవ అక్రమ రవాణా (Human Trafficking), బాల కార్మిక వ్యవస్థ, బానిస కార్మికత్వం, బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన మరియు సామాజిక దుష్పరిణామాలను వివరించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్లు ఇతరులతో పంచుకోరాదని సూచించారు. సైబర్ నేరస్థులు పిల్లలు, యువతను ఎలా వలలో వేసుకుంటారో వివరిస్తూ, ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణ పొందే మార్గాలను తెలియజేశారు. నేటి యువతే రేపటి సమాజానికి బలమైన పునాది. ముఖ్యంగా బాలికలు తమ హక్కులు, భద్రతా అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ఎలాంటి వేధింపులు, బెదిరింపులు లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. మహిళలు, బాలికల భద్రతకు వనపర్తి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది” అని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ హెచ్ టి యు ఎస్సై, అంజద్, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు కళాశాల అధ్యాపకులు, షీ టీమ్ సిబ్బంది, ఏహెచ్‌టీయూ సిబ్బంది, భరోసా కేంద్రం ప్రతినిధులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా సంస్థలలో నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేయాలి



సమయం ప్రతినిధి// మంచిర్యాల : సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు గుణాత్మక విద్య అందించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు పూర్తి స్థాయిలో కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్ తమ పరిధిలోని పాఠశాలలలో ప్రతిరోజు ఒక పాఠశాలను తప్పనిసరిగా సందర్శించి విద్యార్థుల అభ్యసన ప్రమాణాలను పరిశీలించాలని, చదవడం, రాయడం, మాట్లాడడం వంటి అంశాలను పర్యవేక్షించాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాల సముదాయ సమావేశాలలో చర్చించిన అంశాలపై నివేదిక రూపొందించాలని, ఉపాధ్యాయుల వారీగా సమీక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న విద్య బోధన, ఫలితాల సాధన, విద్యార్థుల హాజరు, పఠన సామర్థ్యాల పరిశీలన అంశాలపై క్షుణ్ణంగా చర్చించాలని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధిలో భాగంగా నిర్మాణాత్మక చర్యల ద్వారా విద్య నాణ్యత ప్రమాణాలను పెంపొందించవచ్చని, సత్ఫలితంగా వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన జరుగుతుందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరే విద్యార్థుల బదిలీ ధ్రువపత్రాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఉపాధ్యాయులకు సాధ్యమైనంత వరకు విద్య బోధన సంబంధిత విధులు కేటాయించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బోధనేతర సిబ్బంది నిర్వహిస్తున్న విధులు,మధ్యాహ్న భోజనం, యు డైస్ లో వివరాల నమోదు ఇతర విధులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, బోధనేతర సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ పై ఆల దిశా నిర్దేశం



దేవరకద్ర : మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలో మండలంలోని పాత మొల్గర,కొత్త మొల్గర, కప్పేట,కరివెన,లంబడికుంట తండా గ్రామాల వారీగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్ ఛార్జ్ లతో ప్రత్యేకంగా సమావేశమై బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు, కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR ) కార్యక్రమం పై, బీఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు..

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌ను ఘనంగా నిర్వహించిన బీజేపీ





వనపర్తి. సమయం ప్రతినిధి : డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా వనపర్తి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశ సమైక్యత కోసం చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ రాష్ట్ర నాయకులు సబ్బు రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారతదేశ సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. “ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, రెండు ప్రధానులు ఉండరాదు” అనే సిద్ధాంతంతో ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. దేశ ఐక్యత, అఖండత కోసం ఆయన చేసిన త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామన్నగారి వెంకటేశ్వర్లు కేతూరి బుడ్డన్న జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ జిల్లా కోశాధికారి కుమారస్వామి జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ 26వ వార్డు కౌన్సిలర్ విజయసాగర్ జిల్లా అధికార ప్రతినిధి నక్క మహేష్, ఆగు పోగు కుమార్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాసులు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ సీనియర్ నాయకులు బోయోల రాందాస్ ప్రవీణ్ వెంకటేష్ నాయుడు సూరి గుంటి శివ తిరుపతయ్య యాదవ్ కొండోజు గోపినాథ్, దంతోజు నవీన్ చాణిక్య పవన్ చారి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ఆయన చూపిన మార్గంలో నడవాలని సంకల్పం వ్యక్తం చేశారు.

## అద్దె వద్దు... సొంతం ముద్దు

హైదరాబాద్ : హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో గడిచిన కొన్ని నెలలుగా నివాస గృహాల అద్దెలు ఊహించని రీతిలో పెరిగిపోవడం సగటు ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. కరోనా తర్వాతి పరిణామాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ పూర్తిగా ముగిసిపోవడం, గ్లోబల్ కంపెనీలన్నీ ఉద్యోగులను ఆఫీసులకు రప్పించడంతో పశ్చిమ హైదరాబాద్ పరిధిలోని గచ్చిబౌలి, మణికొండ, కొండాపూర్, మాదాపూర్, తెల్లాపూర్ వంటి పరిసర ప్రాంతాల్లో ఫ్లాట్ల కొరత ఏర్పడింది. దీనిని ఆసరాగా చేసుకుని ఓనర్లు అద్దెలను భారీగా పెంచేశారు. సాధారణ 2 ఃఊఐ, 3 ఃఊఐ ఫ్లాట్ల అద్దెలు కూడా ఏకంగా నెలకు 40,000 నుండి 60,000 వరకు పలుకుతుండటంతో ఐటీ శ్రేణులు ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నాయి.ప్రతి నెలా అంత భారీ మొత్తంలో అద్దెలు కట్టి యజమానుల జేబులు నింపే కంటే.. కొద్దిగా డౌన్ పేమెంట్ సర్దుబాటు చేసుకుని, ఆ మొత్తాన్ని బ్యాంకు ఈఎంఐ గా మార్చుకోవడమే ఉత్తమమనే ధోరణి ఐటీ ఉద్యోగుల్లో స్పష్టంగా పెరిగినట్లు ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. నెలకు 50,000 అద్దె రూపంలో చెల్లిస్తే ఐదేళ్ల తర్వాత మన చేతిలో ఏమీ మిగలదు.. అదే మొత్తాన్ని హోమ్ లోన్ ఈఎంఐగా చెల్లిస్తే దీర్ఘకాలంలో ఒక సొంత ఆస్తి సమకూరుతుంది అనే ఆర్థిక స్పృహ కొత్త తరం టెక్కీల్లో బలంగా కనిపిస్తోంది.ఈ మారిన మైండ్ సెట్ కారణంగా ఐటీ కారిడార్ చుట్టుపక్కల శరవేగంగా అభివృద్ధి చెందుతున్న సరికొత్త లొకేషన్లలో ఫ్లాట్ల విక్రయాలు ఒక్కసారిగా పుంజుకున్నాయి. తెల్లాపూర్, అమీన్‌పూర్, పటాన్‌చెరు, కొల్లూరు , నార్సింగి, గండిపేట పరిసర ప్రాంతాల్లో బడ్జెట్ అపార్ట్‌మెంట్లతో పాటు లగ్జరీ గేటెడ్ కమ్యూనిటీలు, సెమీ-గ్రేడెడ్ విల్లా ప్రాజెక్టుల వైపు ఐటీ నిపుణులు మొగ్గు చూపుతున్నారు. బ్యాంకులు కూడా ఐటీ ఉద్యోగుల జీతాల ప్రొఫైల్‌ను బట్టి సులభంగానే 80 నుండి 90 శాతం వరకు గృహ రుణాలు మంజూరు చేస్తుండటం ఈ కొనుగోళ్ల జోరుకు మరింత ఊపునిస్తోంది.హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో హైడ్రా యాక్షన్ తదితర పరిణామాల తర్వాత ప్రస్తుతం కేవలం క్లియర్ టైటిల్స్, రేరా అనుమతులు ఉన్న ప్రాజెక్టులకే డిమాండ్ ఉంటోంది.

## మెట్రో కష్టాలు ఇంతింతకాదయా

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న విషయంలో ఆర్భాటంగా ప్రకటనలు చేస్తూ, తర్వాత కేంద్రం అడ్డుపడుతోందని ఆరోపిస్తున్నారు. ఇది రాజకీయ డైవర్షన్‌గా మారిందని విమర్శలు వస్తున్నాయి. అయితే వాస్తవాలు, ఆర్థిక సవాళ్లు, కేంద్ర?రాష్ట్ర సంబంధాలను పరిశీలిస్తే ఈ విషయం మరింత సంక్లిష్టంగా కనిపిస్తుందిహైదరాబాద్ మెట్రో ఫేజ్?1ను ఎల్‌అండ్‌టీ నిర్వహిస్తోంది. ఇది నష్టాల్లో ఉండటం, ఆర్థిక భారం కారణంగా లీజ్ వదులుకోవాలని నిర్ణయించింది. తెలంగాణ ప్రభుత్వం దీనిని స్వాధీనం చేసుకుని, హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ద్వారా 100 శాతం ఈక్విటీని సొంతం చేసుకుంది. ఇందుకు సుమారు రూ.1,461 కోట్లు ఖర్చు అయింది. ఎల్‌అండ్‌టీకి చెల్లించాల్సిన బకాయిలు, రుణాలు క్లియర్ చేయడం ఈ టేకోవర్‌కు ముఖ్య కారణం. ఇది ఫేజ్?2 విస్తరణకు మార్గం సుగమం చేస్తుందని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఎవరూ సూచించకుండానే టేకోవర్ చేశారని, రాజకీయ నేపథ్యం ఉందని విమర్శలు ఉన్నాయి. రూ.13,600 కోట్ల వరకు ఉన్న రుణాలు, ఇవి ఇంతకు ముందు బ్యాంకుల నుంచి 8.25% వడ్డీకి తీసుకున్నవి. ప్రభుత్వం ఇప్పుడు ఐఆర్‌ఎఫ్‌సీ (ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్) ద్వారా రీఫైనాన్సింగ్ చేయాలని చూస్తోంది. దీనిలో 4% వడ్డీకి జపాన్ నుంచి నిధులు వచ్చే అవకాశం ఉంది. కేంద్రం ఎఫ్‌ఆర్‌బీఎం (ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్) నిబంధనల ప్రకారం రుణం తీసుకోవాలని సూచిస్తోంది. ఇలా చేస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇంకా దెబ్బతింటుంది.

## ప్రభుత్వ విద్యలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం





నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి : రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను జాతీయ స్థాయిలో ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ (టీపీఎస్) ఏర్పాటు కార్యక్రమం వేగంగా ముందుకు సాగుతుందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. మంగళవారం కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర ఈడబ్ల్యూఐడీసీ క్వాలిటీ కంట్రోల్ అధికారి విజయభాస్కర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, జిల్లాస్థాయి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఆర్జేడీ యం. సోమిరెడ్డి సందర్శించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపికైన ఈ ప్రాంగణంలో ఉన్న ప్రాథమిక, ఉన్నత, పాఠశాలల్లో ఇంటర్మీడియట్ కళాశాలలో ఉన్న భౌతిక వసతులు, ప్రస్తుతం ఉన్న తరగతి గదుల పరిస్థితి, విద్యార్థుల సంఖ్య, భవిష్యత్ అవసరాలు, నిర్మాణ విస్తరణ అవకాశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఒక్కో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను రూ.15 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇప్పటికే అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు, పోల్కంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌గా ప్రభుత్వం ఎంపిక చేసి అభివృద్ధి పనులు చేపట్టింది. ప్రతి నియోజకవర్గంలో ఒక పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఏర్పాటు చేయాలనే సంకల్పంతో కొల్లాపూర్ నియోజకవర్గంలో పెద్దకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కల్వకుర్తి నియోజకవర్గంలో వెల్దండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. అలాగే జిల్లాలో కొనసాగుతున్న మోడల్ స్కూల్స్‌ను కూడా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వ్యవస్థలోకి తీసుకురావడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పాఠశాలల్లో నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు నిరంతర విద్యా విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఇంగ్లీష్ మీడియం బోధన అందించడంతో పాటు డిజిటల్ క్లాస్‌రూమ్స్, స్మార్ట్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, సైన్స్ ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అలాగే క్రీడా మైదానాలు, ఇండోర్ గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేక వేదికలు, పోషకాహార భోజనం, పరిశుభ్రమైన తాగునీరు, ఆధునిక మరుగుదొడ్లు, వైద్య సేవలు వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ఉచిత రవాణా సదుపాయం కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు , తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ద్వారా గ్రామీణ విద్యార్థులకు నగర స్థాయి విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెద్దకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అందుబాటులో ఉన్న సుమారు ఆరు ఎకరాల స్థలాన్ని అధికారులు పరిశీలించి, భవిష్యత్‌లో నిర్మించాల్సిన అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, పరిపాలనా భవనాలు, వసతి గృహాలు, భోజనశాలలు, క్రీడా మైదానాల ఏర్పాటుకు సంబంధించిన అవకాశాలపై సమగ్ర అధ్యయనం నిర్వహించారు. డ్రోన్ సాంకేతికత సహాయంతో పాఠశాల ప్రాంగణాన్ని చిత్రీకరించి, భవిష్యత్ అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర నివేదికను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ ఈడబ్ల్యూఐడీసీ రామచంద్రరావు, సెక్టోరియల్ అధికారి వెంకటయ్య, ఎంఈఓ ఉమాదేవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్  కెరీర్‌లోనే బిగ్గెస్ట్ మైల్‌స్టోన్ హిట్‌గా నిలిచిన చిత్రం 'ఓజీ' . దర్శకుడు సుజీత్ స్టైలిష్ టేకింగ్, పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ లుక్ ఆయన చూపించిన విధానం.. బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం సాధించిన భారీ విజయంతో దీనికి సీక్వెల్ 'ఓజీ 2'కి కూడా ఎప్పుడో లైన్ క్లియర్ అయిపోయింది. అయితే, ఈ ప్రతిష్టాత్మక సీక్వెల్ అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచి టాలీవుడ్ ఇండస్ట్రీ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. మొదటి భాగాన్ని ఎక్కడా రాజీ పడకుండా, భారీ బడ్జెట్‌తో నిర్మించి.. అటు థియేటర్స్, ఇటు ఓటీటీ ద్వారా భారీగా ప్రాఫిట్స్ పొందిన ప్రముఖ నిర్మాత డి.వి.వి. దానయ్య ఈ 'హ+ 2' ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడం ఇప్పుడు టాలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.  వాస్తవానికి డి.వి.వి. దానయ్య OG మొదటి పార్ట్ కోసం భారీగానే ఖర్చు పెట్టారు. పొలిటికల్‌గా పవన్ కళ్యాణ్ బిజీగా ఉన్నప్పటికీ, ఆయనకు ఇబ్బంది రాకుండా అన్ని విషయాలను జాగ్రత్తగానే చూసుకున్నారు. సినిమాపై ఆయన పెట్టుకున్న నమ్మకం నిజమై.. సినిమా విడుదల తర్వాత కాసుల వర్షం కూడా కురిసింది. దీని తర్వాత సుజీత్ దర్శకత్వంలోనే నేచురల్ స్టార్ నాని హీరోగా మరో సినిమాను నిర్మించేందుకు ఆయన రెడీ అయ్యారు. కొన్ని కారణాల వల్ల నాని–సుజీత్ ప్రాజెక్ట్ చేతులు మారడం, అలాగే ఇండస్ట్రీలో జరుగుతున్న కొన్ని అంతర్గత పరిణామాల నేపథ్యంలో.. OG 2 సీక్వెల్ నిర్మాణం నుంచి కూడా దానయ్య ఎగ్జిట్ అవ్వాలని నిర్ణయించుకున్నట్లుగా టాక్ నడుస్తోంది. భారీ క్రేజ్ ఉన్న ఇలాంటి సీక్వెల్ ప్రాజెక్ట్ నుంచి దానయ్య వంటి సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ తప్పుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచినా.. దీని వెనుక బలమైన కారణాలే ఉన్నాయనేది ఫిలిం నగర్ టాక్. ఆ కారణాలు ఏంటనేది మాత్రం తెలియాల్సి ఉంది.

ఇక ఈ సీక్వెల్ నుంచి దానయ్య తప్పుకోవడంతో.. ఆ బాధ్యతలను టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ 'పీపుల్ మీడియా ఫ్యాక్టరీ', 'పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్' సంస్థతో కలిసి సంయుక్తంగా టేకోవర్ చేసిందనేలా ప్రచారం నడుస్తోంది. ఈ పక్కా స్టైలిష్ సీక్వెల్‌కు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ ఇప్పటికే పూర్తయిందని టాక్. తాజాగా దర్శకుడు సుజీత్, పవన్ కళ్యాణ్‌ను కలిసి OG 2 కి సంబంధించిన కీలక విషయాలపై సుదీర్ఘంగా చర్చించారనే విషయాన్ని పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ ట్విట్టర్ పేజ్ అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ కూడా ప్రారంభం కానుందని తెలుస్తోంది. ఏదిఏమైనా దానయ్య ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడం మాత్రం ఒకింత ఫ్యాన్స్‌కు నిరుత్సాహ పరిచే విషయమే. ఎందుకంటే, 'ఓజీ' సెట్స్‌పై ఉండగా.. ఫ్యాన్స్‌ని డిజప్పాయింట్ చేయకుండా.. ఎప్పటికప్పుడు అప్డేట్స్ ఇస్తూ.. ఈ సంస్థ వారిలో హుషారు నింపిన విషయం తెలియంది కాదు.




టాలీవుడ్ స్టార్ బ్యూటీ సమంత నటించిన మా ఇంటి బంగారం చిత్రం బాక్సాఫీస్ ని షేక్ చేస్తోంది. మొదట మిక్స్డ టాక్ ను అందుకున్నా కూడా కలక్షన్స్ లో కుమ్మేస్తోంది. నాలుగు రోజుల్లో రూ. 50 కోట్ల వసూళ్లతో ప్రభంజనం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ సినిమా సాధించిన అద్భుతమైన విజయానికి గాను చిత్ర యూనిట్‌కు ఊహించని మెగా గౌరవం లభించింది. మెగాస్టార్ చిరంజీవి మా ఇంటి బంగారం చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా పిలిపించి, మనస్ఫూర్తిగా అభినందించారు. సామ్ పై ప్రశంసలు కురిపించారు. అయితే ఈసారి మాత్రం సమంత మా ఇంటి బంగారం సక్సెస్ క్రెడిట్ అంతా భర్త రాజ్ నిడిమోరుకే ఇచ్చేసింది. చిరంజీవి.. సామ్ ని ఉద్దేశించి.. ఆమె చాలా టాలెంటెడ్ అని అన్నారు. దానికి సమంత.. 'ఇది కేవలం రాజ్ వలనే సాధ్యమైంది. దీనిని ఇంకా ఆయన స్పెషల్ గా మార్చాడు' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. సమంత.. భర్త గురించి ఇంతలా మాట్లాడం చాలా బాగుందని, ప్రతి భార్య ఇలానే ఉండాలని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. బాలీవుడ్ లలో స్టార్ మేకర్‌గా గుర్తింపు తెచ్చుకున్న రాజ్ నిడిమోరు, భార్య సమంతతో కలిసి నిర్మించిన మా ఇంటి బంగారం తో ఈ రేంజ్ బాక్సాఫీస్ హిట్ అందుకోవడం విశేషం. ఒకవైపు లేడీ సూపర్ స్టార్‌గా థియేటర్లను షేక్ చేస్తూనే, మెగాస్టార్ ప్రశంసలు కురిపిస్తున్న వేళ తన విజయం వెనుక ఉన్న భర్త శ్రమను, సపోర్ట్‌ను గుర్తించి స్టేజ్ పై క్రెడిట్ ఇవ్వడం సమంత సంస్కారానికి నిదర్శనమని నెటిజన్లు కొనియాడుతున్నారు. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి అప్రిసియేషన్, దానికి సమంత ఇచ్చిన ఈ ఎలిగెంట్ రిప్లై సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్స్ లో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై షూటింగ్ మొదలుకాక ముందే ఇండస్ట్రీలో భారీ చర్చ మొదలైంది. ప్రీ–ప్రొడక్షన్ పనులు, క్యారెక్టర్ డిజైన్‌కు ఇస్తున్న ప్రాధాన్యం చూస్తే ఇది సాధారణ స్టార్ హీరో సినిమా కాదనే టాక్ వినిపిస్తోంది. అంతే కాదు పలు ఆసక్తికరమైన విషయాలు బయటకు వస్తున్నాయి. లోకేశ్ సినిమాల్లో హీరోల బాడీ లాంగ్వేజ్, లుక్స్ చాలా ప్రత్యేకంగా ఉంటాయి. సుకుమార్ 'పుష్ప'తో దేశవ్యాప్తంగా రగ్గడ్ లుక్‌తో ఇంపాక్ట్ క్రియేట్ చేసిన బన్నీ కోసం.. ఇప్పుడు లోకేశ్ పూర్తిగా ఒక భిన్నమైన మేకోవర్ ప్లాన్ చేస్తున్నారట. ఈ సరికొత్త ట్రాన్స్ఫర్మేషన్ కోసం అల్లు అర్జున్ కూడా గట్టిగానే ప్రిపేర్ అవుతున్నట్లు టాక్. ఇప్పటికే దీనిపై చర్చలు జరగ్గా.. జూన్ 25న ముంబైలో అఫీషియల్‌గా లుక్ టెస్ట్ కూడా చేయబోతున్నారనే బజ్ గట్టిగా వినిపిస్తోంది. ప్రజెంట్ అల్లు అర్జున్ 'రాకా' మూవీతో బిజీ ఉన్నారు. గత కొన్ని రోజులుగా ముంబైలోనే బన్నీ ఉంటున్నారు. దీంతో ఈ సినిమాకు బ్రేక్ ఇచ్చి లుక్ టేస్ట్ లో పాల్గొబోతున్నారట. సో... లుక్ టెస్ట్ కోసం లోకేశ్ టీమ్ ముంబైకి పయనమైనట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ మూవీ గురించి మరో ఇంట్రెస్టింగ్ న్యూస్ కూడా హల్చల్ చేస్తోంది. మూములుగానే లోకేశ్ సినిమా అంటేనే అందరికీ గుర్తొచ్చేది 'సినిమాటిక్ యూనివర్స్'. మరి ఈ ప్రాజెక్ట్ కూడా ఆ క్రేజీ యూనివర్స్‌లో భాగం కాబోతుందా... బన్నీ కూడా ఆ గ్యాంగ్‌లోకి ఎంటర్ అవ్వబోతున్నారా? అన్న చర్చ జరుగుతోంది. మరి ఈ ఇద్దరు మాస్టర్ మైండ్స్ కలసి సిల్వర్ స్క్రీన్ పై ఎలాంటి విధ్వంసం సృష్టిస్తారో చూడాలి మరి!




తెలుగు చలనచిత్ర పరిశ్రమకు మరో అరుదైన, అత్యున్నత గౌరవం దక్కింది. టాలీవుడ్ సీనియర్ నటులు నటకిరీటి రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్ లను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది. కళా రంగానికి వారు చేసిన విశేష సేవలను గుర్తిస్తూ భారత ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించిన విషయం తెల్సిందే. ఇక మంగళవారం సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ పురస్కారాలను ప్రదానం చేశారు. నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ తెలుగు నట హాస్యానికి సరికొత్త అర్థం చెప్పారు. ఎన్నో వైవిధ్యమైన, సందేశాత్మకమైన చిత్రాలతో దశాబ్దాలుగా నవ్వుల రేడుగా కోట్లాది మంది హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. కేవలం కామెడీ మాత్రమే కాకుండా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్న ఆయన ప్రస్థానానికి ఈ పద్మశ్రీ మకుటాయమానంగా నిలిచింది. మరోవైపు సీనియర్ నటుడు మురళీ మోహన్ నటుడిగానే కాకుండా జయభేరి క్రియేషన్స్ బ్యానర్‌పై ఎన్నో క్లాసిక్ సినిమాలను నిర్మించి, పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. సినీ రంగానికే కాకుండా సామాజిక సేవలోనూ ఆయన ఎప్పుడూ ముందుంటారు. ఈ ఇద్దరు నటులకు పద్మశ్రీ అవార్డు దక్కడంపై టాలీవుడ్ లో పండగ వాతావరణం నెలకొంది. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్ లకు సామాజిక మాధ్యమాల వేదికగా ఘనంగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. దశాబ్దాల పాటు తెలుగు సినీ రంగాన్ని తమ నటనతో, వ్యక్తిత్వంతో ఏలిన ఈ ఇద్దరు సీనియర్ నటులకు ఈ పురస్కారం దక్కడం సముచితమని నెటిజన్స్ ప్రశంసిస్తున్నారు. ఇక వీరు కాకుండా మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, స్టార్ నటుడు ఆర్. మాధవన్ తో పాటు క్రికెటర్ రోహిత్ శర్మ కూడా పద్మశ్రీ అవార్డులను అందుకున్నారు.




పోకిరిలో మహేష్ బాబు ఒక డైలాగ్ చెప్తాడు.. ఎప్పుడొచ్చామన్నది కాదన్నయ్య.. బుల్లెట్ దిగిందా.. లేదా అని.. ఇప్పుడు అందాల భామ త్రిష కూడా గట్టిగా బుల్లెట్ దింపింది. ఒక్క ఫోటోతో సోషల్ మీడియాను షేక్ చేసేసింది. ఎప్పటినుంచో వస్తోన్న రూమర్స్ కి ఫుల్ స్టాప్ పెట్టింది. సీఎం విజయ్తో చెడిందా అన్న ప్రశ్నకు సమాధానం చెప్పింది. అసలు ఒక్క ఫోటోతో ఫ్యాన్స్ ని పిచ్చోళ్ళను చేసింది. లేట్ గా వచ్చినా లేటెస్ట్ గా విజయ్ కి బర్త్ డి విషెస్ తెలిపి షాక్ ఇచ్చింది. విజయ్– త్రిష చుట్టూ ఎప్పుడూ వివాదాలు చుట్టుముడుతూనే ఉంటాయి. వీరిద్దరి మధ్య ఏం జరుగుతుందో అనేది వారికి తప్ప ఇంకెవరికీ తెలియదు. వీరిద్దరూ ఫ్రెండ్స్ నా.. లేక రిలేషన్ లో ఉన్నారా.. పెళ్లి చేసుకోబోతున్నారా.. ఇలా ఏది తెలియదు. కానీ, ఎక్కడికి వెళ్ళినా ఇద్దరు కలిసే వెళ్తారు. విజయ్ భార్య కన్నా ఎక్కువ త్రిషనే ఆయనను ఎక్కువ ప్రేమగా చూసుకొంటోంది అని చెప్పడంలో ఆశ్చర్యం లేదు. విజయ్ ప్రచారం చేసేటప్పుడు కానీ, ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు కానీ.. పక్కనే ఉండి అన్నీ తానై చూసుకుంది. దీంతో వీరిద్దరూ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారని వార్తలు వచ్చాయి.




OWNED, PRINTED AND PUBLISHED BY KARNAM BHASKAR RAO, PRINTED AT SHREYA SREE PRINTERS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST., T.S. PUBLISHED AT SREEJA SREE PUBLICATONS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST, T.S, RNI NO: APTEL/2012/47246 EDITOR : KARNAM BHASKAR RAO, Ph: 08542-222814, Cell: 9848997085